1
నవతెలంగాణ
నల్లగొండ
సోమవారం | ఫిబ్రవరి 26, 2024 | www.navatelangana.com

నేడు జిల్లాలో మంత్రి కోమటిరెడ్డి పర్యటన

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి నేడు నల్లగొండ జిల్లాలో పర్యటించనున్నారు. మంత్రి ఉదయం 8 గంటలకు హైదరాబాద్ నుండి బయలుదేరి 10 గంటలకు మహాత్మా గాంధీ యూనివర్సిటీకి చేరుకుంటారు. అక్కడ కోమటిరెడ్డి ప్రతీక్ రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మెగా జాబ్ మేళా ను ప్రారంభిస్తారు. అనంతరం 11 గంటలకు నల్లగొండ జిల్లా కేంద్రంలోని రైల్వే స్టేషన్ కు చేరుకొని అక్కడ ప్రధానమంత్రి వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమంలో పాల్గొంటారు.11:30 గంటలకు నల్లగొండ మున్సిపాలిటీ చేరుకొని బడ్జెట్ సమావేశంలో పాల్గొంటారు.మధ్యాహ్నం 12:30 గంటలకు మహాత్మా గాంధీ యూనివర్సిటీలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పాల్గొంటారు. తిరిగి 2 గంటలకు జాబ్ మేళాలో పాల్గొని సాయంత్రం 5 గంటలకు తిరిగి హైదరాబాద్ బయలుదేరి వెళతారు.

సీసీ రోడ్డు నిర్మాణపనులు ప్రారంభం

నవతెలంగాణ-తిరుమలగిరిసాగర్



మండలంలోని సపావత్ తండాలో ఎన్ఆర్ఈజీఎస్ నిధుల 10 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు పనులను పీసీసీ రాష్ట్ర డెలిగేట్ సభ్యులు, మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మెన్ కర్నాటి లింగారెడ్డి ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపల్లి శేఖర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కృష్ణ నాయక్,యువజన కాంగ్రెస్ అధ్యక్షులు నాగరాజు, ఉపాధ్యక్షులు మేరావత్ మునినాయక్, శివాజీ నాయక్, మండల నాయకులు బిక్కు నాయక్,హచ్చు నాయక్, కొండల్, నాగేందర్ నాయక్, శౌరి నాయక్, బిచ్యాలు నాయక్,సూర నాయక్, ఉంగరాల శ్రీను, నాగిరెడ్డి, బీమా, ముని, స్వామి, నెహ్రూ, జామ్లా,పరేమేష్,రాజు, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

పవర్‌లూమ్ కార్మికుల కూలి రేట్లు పెంచాలని వినతి

నవతెలంగాణ-నల్లగొండటౌన్

పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా పవర్‌లూమ్ కార్మికుల కూలి రేట్లు పెంచాలని లితెలంగాణ పవర్‌లూమ్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) జిల్లా ప్రధాన కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య యజమానులను కోరారు.ఆదివారం ఆ యూనియన్ ఆధ్వర్యంలో పద్మానగర్‌లోని పవర్‌లూమ్ యజమానుల సంఘం జిల్లా అధ్యక్షులు చెరుపల్లి శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా సత్తయ్య మాట్లాడుతూ 2024 మార్చి 31 తో గతంలో చేసుకున్న కూలి రేట్ల ఒప్పంద గడవు ముగుస్తుందన్నారు.నూతన రేట్ల పెంపుదల కోసం యజమానులతో జాయింట్‌మీటింగ్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. నిత్యవసర వస్తువుల ధరలు అడ్డూఅదుపూ లేకుండా పెరుగుతున్నాయని



తెలిపారు.ఇప్పుడు ఇస్తున్న కూలి రేట్లు ఏమాత్రం సరిపోక కార్మికులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.గతంలో కూలి రేట్లు పెంచాలని ఒక నోటీసు ఇచ్చామని, అయినా యజమానుల నుండి స్పందన రాకపోవడంతో ఆదివారం రెండవ నోటీస్ ఇచ్చామని తెలిపారు.ఇప్పటికైనా యజమానులు కార్మికుల సమస్యలు అర్థం చేసుకొని తక్షణమే జాయింట్ మీటింగ్ ఏర్పాటు చేసి కూలీ రేట్లు, ఇతర సమస్యలు పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.వినతిపత్రం అందజేసిన వారిలో యూనియన్ (సీఐటీయూ) జిల్లా అధ్యక్షులు పెండెంరాములు, జిల్లా సహాయకార్యదర్శి పసునూరి యోగానందం, పద్మానగర్ ఏరియా అధ్యక్ష కార్యదర్శులు గంజి నాగరాజు, సూరపల్లి భద్రయ్య ,ఐడిఏ అధ్యక్ష కార్యదర్శులు పెండెం బుచ్చిరాములు, దేవులపల్లి గిరిబాబు, చర్లపల్లి ఏరియా అధ్యక్షులు చిట్టిపోలు వెంకటేశం, నాయకులు ఎల్గం ఆంజనేయులు, నిమ్మనగోటి సైదులు, తదితరులు పాల్గొన్నారు.

సేవాలాల్ చూపిన మార్గంలో నడవాలి

- ఎమ్మెల్యే కుందూరు జయవీర్‌రెడ్డి

నవతెలంగాణ-పెద్దవూర



సంత్ సేవాలాల్ చూపిన మార్గంలోనే గిరిజనులు నడవాలని నాగార్జునసాగర్ ఎమ్మెల్యే జయవీర్‌రెడ్డి అన్నారు.ఆదివారం నందికొండ మున్సిపాలిటీ హిల్ కాలనీ లోని సంత్ సేవాలాల్ ప్రాగణంలో సంత్ సేవాలాల్ జయంతి వేడుకలను అత్యంతభక్తి శ్రద్ధలతో కన్నులపండువగా గిరిజన ప్రజల సంసృతి సంప్రదాయాలు, నృత్యాలతో నిర్వహించారు.అనంతరం గిరిజన పూజారులచే అత్యంత భక్తి శ్రద్ధలతో విశిష్టంగా నిర్వహించే భోగ్ భండార్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోని కాకుండా దేశం మొత్తం కాలినడకన తిరిగి గిరిజనులకు చైతన్య వంతులను చేసిన ఘనత సేవాలాల్ అని అన్నారు.గిరిజన జాతికి మేలు చేసింది ఎవరైనా ఉన్నారంటే సేవాలాల్ మహరాజ్ తర్వాత రిజర్వేషన్‌తో పాటు ఉన్నత విద్యాభ్యాసానికి,ఉద్యోగాలు పొందటానికి ఇందిరాగాంధీ ఎంతో తోడ్పాటును అందించారన్నారు.ఉమ్మడి నల్గొండ జిల్లా ఎమ్మెల్సీ కోటిరెడ్డి మాట్లాడుతూ సమాజ శ్రేయస్సు కోసం సంత్ సేవాలాల్ చూపించిన మార్గం ఆదర్శనీయమన్నారు.ఆయన బోధనలను అందరూ ఆచరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బంజారా సేవాసంఘం సీనియర్ నాయకులు రమావత్ శంకర్‌నాయక్,ఆలిండియా బంజారా సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఇస్లావత్ రాంచందర్ నాయక్, ఆలిండియాబంజారా సేవాసంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బాబురావునాయక్,ఆలిండియా ఇండియా బంజారా సేవా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు భగవాన్‌నాయక్, ఆలిండియా బంజారాసేవా సంఘం రాష్ట్ర కార్యదర్శి స్కైలాబ్ నాయక్,ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం జిల్లా అధ్యక్షులు ప్రవీణ్‌నాయక్, ఆలండియా బంజారా సేవాసంఘం జిల్లా ఉపాధ్యక్షులు రవినాయక్, ఆలిండియా బంజారా సేవా సంఘం నియోజకవర్గ అధ్యక్షులు భాస్కర్‌నాయక్,ఆలిండియా బంజారా సేవా సంఘం నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి రవినాయక్, ఆలిండియా బంజారాసేవా సంఘం నియోజకవర్గ కోశాధికారి సక్రు నాయక్,ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం నియోజకవర్గ మాజీ అధ్యక్షులు భిక్షానాయక్,ఆలిండియా బంజారా సేవాసంఘం నాయకులు మేరావత్ మునినాయక్, సోషల్ మీడియా నియోజకవర్గ కన్వీనర్ చందు నాయక్, నందికొండ మున్సిపల్ కౌన్సిలర్లు మంగత నాయక్, శిరీష మోహన్ నాయక్, ప్రసాద్‌నాయక్, ఆలిండియా బంజారా సేవా సంఘం నాయకులు పాండునాయక్, బీలునాయక్, సర్దార్‌నాయక్, కౌన్సిలర్ మంగ్తా నాయక్ పాల్గొన్నారు.

ఇండస్ట్రీయల్ పార్కుకు భూములు ఇవ్వొద్దని వినతి

నవతెలంగాన-చిట్యాలటౌన్



చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలోని 396, 418 సర్వే నంబర్లలోని అసైన్డ్, పట్టా భూములను ఇండస్ట్రీయల్ పార్క్‌కు అప్పగించవద్దని రైతులు ఆదివారం ఎమ్మెల్యే వేముల వీరేశానికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ ఎకరాకు రూ.21 లక్షలు ఇస్తామని, భూములు అప్పగించాలని అధికారులు ఒత్తిడి చేస్తున్నారని తెలిపారు. గతంలో కొంత మంది రైతులను బెదిరించి తెల్ల కాగితాలపై సంతకాలు చేయిం చుకున్నారని తెలిపారు. భూముల సేకరణ జీవోను రద్దు చేయించాలని కోరారు. రూ.2 కోట్ల విలువ చేసేభూములను ప్రభుత్వం తీసుకొని తమ జీవితాలను నాశనం చేయవద్దని కోరారు. ప్రస్తుతం వెలిమినేడులో అనేక ఫార్మా కంపెనీల వల్ల కాలుష్యం అయ్యిందని, కొత్త కంపెనీలు పెట్టి ఇంకా ఇబ్బంది పెట్టవద్దని కోరారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే తాను రైతుల పక్షాన ఉంటానని, ఆందోళన చెందవద్దన్నారు. మంత్రి, సీఎంకి కూడా వివరించి భూసేకరణ ఆగేలా చేస్తానని హామీనిచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామఅధ్యక్షుడు సుర్కంటి సత్తిరెడ్డి, భూపోరాట సమితి అధ్యక్షుడు అంశల సత్యనారాయణ, సామరాంరెడ్డి, సింగిరెడ్డి అనంతరెడ్డి, అరూరి శివ, పోలగోని శివప్రసాద్, అరూరి వెంకటేశ్వర్లు, శ్రీశైలం ప్రజాపతి పాల్గొన్నారు.

విద్యుద్ఘాతంతో మహిళ మృతి

నవతెలంగాణ-కొండమల్లేపల్లి



లెవెన్ కేవీ విద్యుత్ వైర్లు మహిళ తలకు తగిలి మహిళ మృతి చెందిన ఘటన శనివారం సాయంత్రం కొండవ ఎల్లేపల్లి మండల పరిధిలోని కారోబార్ తండాలో ఆలస్యంగా చోటుచేసు కుంది ఎస్సై రామ్మూర్తి తెలిపిన వివరాల ప్రకారం.. కారోబార్ తండాకు చెందిన నేనావత్ కమిలి(42) శనివారం తన వ్యవసాయ పొలం వద్దకు వెళ్లి వరి పొలానికి నీళ్ల పారిందా లేదా అని పొలం చూసుకుంటూ వరం మీదుగా సాయంత్రం ఇంటికి వస్తుండగా ట్రాన్స్ఫార్మర్ వద్ద ఉన్న 11 కేవీ విద్యుత్తు వైర్ల డిస్క్ ఫెయిల్ అయి వైరు కిందికి జారి ఉండడంతో మహిళా గమనించకుండా వరి పొలం చూసుకుంటూ వరం మీదుగా ముందుకు రావడంతో మహిళ తలకు వైర్లు తాగడంతో కమిలి అక్కడికక్కడే మృతి చెందింది. మృతురాలి భర్త హేమ్లు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రామ్మూర్తి తెలిపారు.

శ్రీరాధారుక్మిణి వేణుగోపాల స్వామి రథోత్సవం

నవతెలంగాణ-నాంపల్లి

మండల కేంద్రంలో ఆదివారం శ్రీరాధారుక్మిణి సమేత వేణుగో పాలస్వామి జాతర రథోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహి ంచారు. ఈ సందర్భంగా నాంపల్లి మాజీ సర్పంచ్ కుంభం విజయ కృష్ణారెడ్డి, నాంపల్లి మండల వైస్ ఎంపీపీ పానగంటి రజినీవెంకన్న, పున్న కోటేశ్వర్, కాసం ప్రవీణ్ రజిత దంపతులు హెూమం, పూజలు జరిపించారు. అనంతరం భక్తులు ఆటపాటలు, డప్పు వాయిద్యాలు, కోలాటాలతో రథోత్సవం నిర్వహించారు. శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నాంపల్లి ఎస్సై బి లచ్చిరెడ్డి సిబ్బందితో కలిసి భద్రతా ఏర్పాట్లను నిర్వహించి రథోత్సవంలో పాల్గొన్నారు. గ్రామపెద్దలు, బిఆర్ఎస్ రాష్ట్రనాయకులు కర్నాటి విద్యాసాగర్, నాంపల్లి మండల మాజీ ఎంపీపీ పూల వెంకటయ్య, ఉమానాగలింగేశ్వరస్వామి దేవాలయం చైర్మన్ పెద్దిరెడ్డి అనంతరెడ్డి, ప్రజానాట్య మండలి జిల్లా అధ్యక్షులు నాంపల్లి చంద్రమౌళి, పిఏసిఎస్ మాజీ చైర్మన్ నక్క చంద్రశేఖర్, డైరెక్టర్ బెల్లి సత్తయ్య, త్రివేణి సంగమం సోషల్ వర్క్ సొసైటీ చైర్మన్ ఈదశేఖర్, మాజీ ఉపసర్పంచ్ ఎదుళ్ల రాములు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు గాదెపాక రమేష్, వ్యాపారవేత్తలు వీరమల్ల లవయ్య, కర్నాటి జయ ప్రకాష్, ఉప్పల సత్యనారాయణ, వీరమల్ల నాగరాజు, కాంగ్రెస్ నాయకులు ఎస్కే చాంద్ పాషా, పానగంటి వెంకటయ్య మాజీ వార్డు సభ్యులు కామిశెట్టి పాండు, నాంపల్లి హనుమంతు, గ్రామ పెద్దలు యువత తదితరులు పాల్గొని రథోత్సవం జరిపించారు.

సేవాలాల్ జయంతి ఉత్సవాలను విజయవంతం చేసిన..

గిరిజన సోదరులకు ధన్యవాదాలు

నవతెలంగాణ-పెద్దవూర

నందికొండ మున్సిపాలిటీ పరిధిలోని హిల్‌కాలనీ సంత్ సేవాలాల్ ప్రాంగళంలో ఆదివారం నిర్వహించిన 285వ సేవాలాల్ జయంతి ఉత్సవాలను విజయవంతం చేసిన గిరిజన సోదరులకు, ఉద్యోగులకు, నాయకులకు ఆలిండియా బంజారా సేవా సంఘం, నాగార్జునసాగర్ పట్టణ అధ్యక్షులు రమావత్ మోహన్‌నాయక్ ధన్యవాదాలు తెలిపారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు.

317జీవో సవరణకు కమిటీ వేయడం పట్ల హర్షం

నవతెలంగాణ-మిర్యాలగూడ

గత ప్రభుత్వ తీసుకువచ్చిన జీవో 317తో నష్టం వాటిల్లి సుదూర ప్రాంతాలలో విధులు నిర్వహిస్తూ ఇబ్బందులు పడుతున్న ఉద్యోగులు, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి 317జీవో సవరణ కోసం వైద్యఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ చైర్మెన్‌గా మంత్రులు పొన్నాల లక్ష్మయ్య శ్రీధర్ బాబు ఆధ్వర్యంలో కమిటీ వేయడం పట్ల బంజారా ఉద్యోగుల సంఘం హర్షం వ్యక్తం చేస్తుందని బంజారా ఉద్యోగుల సంఘం తెలంగాణా రాష్ట్ర కన్వీనర్ మాలోథ్ దశరథ్ నాయక్ హర్షం వ్యక్తం చేశారు. ఆదివారం విలేఖర్లతో మాట్లాడుతూ ఉద్యోగుల అభిప్రాయం తీసుకోకుండానే ఏకపక్షంగా తీసుకవచ్చిన జీవోతో ఉద్యోగ, ఉపాధ్యాయులు తీవ్ర అవస్థలకు గురై ఆత్మహత్యలు చేసుకున్నారన్నారు. 317 జీఓ సనరణ, సమస్యల పరిష్కారం కోసం ఏర్పాటు చేసిన కమిటీ వెంటనే ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల అభిప్రాయం తీసుకోని సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరారు. ఉద్యోగ, ఉపాధ్యాయులకు రావాల్సిన మూడు డిఏ లను ఉగాది నాటికి ఇవ్వాలని, పీఆర్సీ కమిటి రిపోర్టును వెంటనే తెప్పించి అమలు పరచాలని కోరారు.సమావేశంలో బంజారా ఉద్యోగుల సంఘం నాయకులు గోపీ,. మక్లా నాయక్, సైదానాయక్, లాలు నాయక్, శ్రీను నాయక్,రమేష్ నాయక్, చీనానాయక్,హరి నాయక్,కోట్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నార్కట్‌పల్లి 1988 పదవ తరగతి పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం ఆదివారం మండల కేంద్రంలోని లక్ష్మీ గార్డెన్స్ ఫంక్షన్ హాల్‌లో ఆసక్తి గా జరిగింది. ఈ కార్యక్రమానికి ఆనాటి గురువులు ప్రధానోపాధ్యాయులు అంజిరెడి, గోపాల్‌రెడ్డి అంజయ్య, మోహన్‌రెడ్డి ,సత్యనారాయణ హాజరై అలనాటి జ్ఞాపకాలను గుర్తు చేశారు.గతం ఎలా ఉంది భవిష్యత్‌లో ఎలా మెలగాలి తోటి ధర్మంతోటి మెలగాలని మీరు ఆ విధంగా గురువులను గుర్తుంచుకోని 35 ఏండ్ల తర్వాత ఈ ఆత్మీయ సమ్మేళనం ఏర్పరచు కోవడం గొప్ప విషయమని హర్షం వ్యక్తం చేశారు. ఈ 1988 89 ఎస్ఎస్సి బ్యాచ్ విద్యార్థిని విద్యార్థులు 35 సంవత్సరాల తర్వాత కలుసుకొని యోగక్షేమాలను తెలుసుకుంటూ పలకరించుకోవడం ఆనందంతో గడిపారు.ఈ సమ్మేళనంలో శ్రీ దాసరి శ్రీరాములు, అలంపల్లివేణు,భిక్షమాచారి, సిద్దయ్య, శ్రీదేవి, పద్మ, అర్థం శ్రీను, అద్దంకి శ్రీను, గంజిశ్రీను, బుద్ధ వెంకటేశం,జి.నర్సింహ, రమేష్‌చంద్ర, రవి, వెంకటేశం, పూర్ణచందర్, ఈశ్వరమ్మ, రమాదేవి పాల్గొన్నారు.

బస్సు నుండి కింద జారిపడి వ్యక్తి మృతి

నవతెలంగాణ-చింతపల్లి



బస్సు నుండి జారి కిందపడి ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన శనివారం రాత్రి చోటుచేసుకుంది. వివరాల్లోకెళితే.. చింతపల్లి మండలంలోని కురుమేడు గ్రామానికి చెందిన నాదిరి రమేష్(32) కృష్ణవాటర్ బోర్డులో కాంటాక్ట్ వర్కర్‌గా పని చేస్తున్నాడు. హైదరాబాదుకు వెళ్లి తన స్వగ్రామమైన కురుమేడుకు వస్తుండగా శనివారం అర్ధరాత్రి బి.ఎన్.రెడ్డి లో బస్సు డబల్‌డోర్ గల బస్సు ఎక్కి తుర్కయంజాల్‌కు వస్తుండగా, బస్సు డ్రైవర్ నిర్లక్ష్యంతో సడన్‌గా బ్రేక్ వేయగా వెనుకగా నిలబడిన నాది రమేష్ ఒక్కసారిగా ఒత్తిడి కావడంతో అకస్మాత్తుగా వెనకడోరు నుంచి కింద పడిపోవడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ మృతికి బస్‌డ్రైవర్ నిర్లక్ష్యమే కారణమని పలువురు ఆరోపిస్తున్నారు. ఇది ఇలా ఉండగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టినటువంటి ఫ్రీ బస్ ప్రయాణమే దీనికి కారణమని పలువురు ఎద్దేవ చేస్తున్నారు. బస్సులో మొత్తం మహిళలు నిండినప్పటికీ తన పెళ్లి రోజు కావడంతో పూలదండలు తీసుకొని కురుమేడుకు వస్తుండగా ఇలా జరగడం చాలా బాధాకరమని పలువురు అభిప్రాయపడుతున్నారు. దీంతో కురుమేడికి గ్రామంలో తన ఇంటి వద్ద విషాదఛాయలు అలుముకున్నాయి. తన తల్లి చిట్టెమ్మకు ఒక్కడే కుమారుడు ఒక కుమార్తె, తన స్వశక్తితో ముందుకు వెళ్లి పని చేసుకోవడం ఆయన లక్ష్యం. ఆయన సేవలు కురుమేడి గ్రామంలో ఎన్నో ఉన్నప్పటికీ కురుమ సంఘం మండల అధ్యక్షునిగా, దేవరకొండ నియోజకవర్గం అధ్యక్షునిగా, కొనసాగి గ్రామపంచాయతీ ఎలక్షన్లో స్వశక్తిగా ఎదిగి సర్పంచ్ గా ఉండాలన్న ఆయన ఆకాంక్ష ప్రజాసేవకే నా జీవితం అంకితం అని ఎన్నో సంక్షేమ పథకాలను చేపట్టి తన సొంత ఖర్చులతో దేవాలయం చేపట్టాడు. ఇలాంటి వ్యక్తి చనిపోవడం చాలా బాధాకరమని ప్రజలు కన్నీరు మున్నూరు అవుతున్నారు.ఆయన మృతదేహాన్ని పలువురు ప్రముఖులు సందర్శించినివాళు లర్పించారు.ఆయన మృతి పట్ల సంతాపం తెలిపిన వారిలో మాజీ ఎంపీటీసీ ఉప్పుశ్రీశైలం,కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు రాటకొండనరేంద్రప్రసాద్, టీఆర్ఎస్ నాయకులు కుంభం శ్రీశైలం, ఎంపీటీసీ కుంభం శ్వేత శ్రీశైలం,పొగాకు సోమప్ప,మాజీ సర్పంచ్ నాది రమేశ్, బాజరు,కురుమేటి వెంకటరమణ,రామకృష్ణ, బీమయ్య, ఉన్నారు.

గృహలక్ష్మీ పథకంపై ప్రభుత్వం నిర్ణయం సరి కాదు

నవతెలంగాణ-మర్రిగూడ

తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం గృహలక్ష్మి పథకం కింద రాష్ట్రవ్యాప్తంగా 40 లక్షల మందికి మాత్రమే 500కు గ్యాస్ సిలిండర్లు ఇస్తామని ప్రకటించడం సరైన నిర్ణయం కాదని బిఆర్ఎస్ జిల్లా నాయకులు చెరుకు లింగం గౌడ్ ఆదివారం ఒక ప్రకటనలో రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.మొత్తం రాష్ట్రవ్యాప్తంగా ఒక కోటి 26 లక్షల మంది గ్యాస్ కలెక్షన్లు కలిగి ఉన్నారని ఇందులో తెల్ల రేషన్ కార్డు కలిగి ఉండి గ్యాస్ కలెక్షన్ ఉన్నవారు 90 లక్షల మంది ఉన్నారని వారందరికీ వరలక్ష్మి పథకం కింద 500కు గ్యాస్ సిలిండర్ అందే విధంగా చూడాలని పేర్కొన్నారు.అదేవిధంగా 200 యూనిట్ల లోపు కరెంటు బిల్లు ఉంటేనే ఈ పథకానికి అర్హులని పేర్కొనడం సమంజసం కాదన్నారు,తెల్ల రేషన్ కార్డు కలిగి గ్యాస్ కనెక్షన్ ఉన్న ప్రతి ఒక్కరిని అర్హులుగా గుర్తించి ప్రతి కుటుంబానికి సంవత్సరానికి ఆరు సిలిండర్లను అందజేయాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.

కల్యాణమహోత్సవం ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ

నవతెలంగాణ-నకిరేకల్



కేతేపల్లి మండలం ఇనుపాముల గ్రామంలోని పచ్చల పార్వతి సోమేశ్వర స్వామి కల్యాణ మహోత్సవ ఆహ్వాన పత్రికను ఆదివారం ఎమ్మెల్యే వేముల వీరేశం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఇనుపాముల గ్రామస్తులు పాల్గొన్నారు.

నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పన గొప్ప విషయం

నవతెలంగాణ-నకిరేకల్



నకిరేకల్ నియోజకవర్గంలోని నిరుద్యోగ యువతీ, యువకులకు ఉపాధి కల్పించడం కోసం స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం మెగా జాబ్‌మేళా నిర్వహించడం గొప్ప విషయమని ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర నాయకులు కొమ్మనబోయిన సైదులు యాదవ్ పేర్కొన్నారు. ఆదివారం నకిరేకల్ పట్టణంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నియోజకవర్గంలో నిత్యం అందుబాటులో ఉంటూ ప్రజల కోసం తపించే నాయకుడు వేముల వీరేశం అని, నిరుద్యోగ యువతకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్నందుకు ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. 65 కంపెనీలతో 5 వేల ఉద్యోగాలు కల్పించడం చాలా మంచి పరిణామం అని పేర్కొన్నారు. సమావేశంలో ఎన్ఎస్ యూఐ జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లి అంజన్ కుమార్, మండల వైస్ ప్రెసిడెంట్ ఏర్పుల గణేష్, నాయకులు శంకర్, ఆనంద్, మధుసూదన్ రెడ్డి, అనుముల శ్రీకాంత్, నవీన్ రెడ్డి, నరేష్, సింహాద్రి, చంద్రశేఖర్, బాలు తదితరులు పాల్గొన్నారు.

ఉచిత మెగా వైద్య శిబిరం

నవతెలంగాణ-చిట్యాలటౌన్



చిట్యాలలోని సత్సంగ్ కేంద్రంలో ఆదివారం ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు.స్థానిక లోయోలా ఉన్నత పాఠశాల సమీపంలోని సత్సంగ్ కేంద్రం ఆధ్వర్యంలో, గచ్చిబౌలిలోని ప్రముఖ గమన్ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి, జనహిత సేవ ట్రస్ట్ సహకారంతో స్థానికులకు వైద్యులు వైద్య పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి ఈసీజీ, 2డీ ఈకో తో పాటు పలు పరీక్షలుచేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. పరీక్షలు చేసిన వారికి సలహాలు సూచనలు చేశారు. కార్యక్రమంలో చంద్రశేఖర్ బాసూరి, వైద్యులు సుజీత్‌కుమార్ త్రిపాటి, అరుణ్‌సాహూ, నందకిషోర్, దీపసుందర్‌సింగ్, కృష్ణవేణమ్మ,పీఎస్‌వీమణికంఠ, తుల్జరాణితో పాటు సేవకులు పాల్గొన్నారు.

ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదానం

నవతెలంగాణ-నల్గొండటౌన్



సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం గుర్రంపోడు మండలం అధ్యక్షులు కృష్ణమాచారి, సమాచార హక్కు సంరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు బండమీది అంజయ్య, కట్టంగూరు మండల కార్యదర్శి డాక్టర్ అజ్మత్ సహకారంతో జనయేత్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వాస్పత్రి, గడియారం సెంటర్‌లో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనయేత్రీ ఫౌండేషన్ జిల్లాఅధ్యక్షులు కంబాల శివలీల పాల్గొని మాట్లాడుతూ అన్ని దానాల్లోకెల్లా అన్నదానం గొప్పదని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు పేదల ఆకలి తీర్చాలన్నారు.

ఎమ్మార్పీఎస్ నకిరేకల్ నియోజకవర్గ అధ్యక్షునిగా సత్యనారాయణ

నవతెలంగాణ-చిట్యాలటౌన్

నకిరేకల్ నియోజకవర్గం ఎమ్మార్పీఎస్ అధ్యక్షులుగా చిట్యాలపట్టణ కేంద్రానికి చెందిన పోలేపల్లి సత్యనారాయణను ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపన్న నియమిస్తూ ఆదివారం నియామక ఉత్తర్వులు జారీ చేశారు.ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన జిల్లా అధ్యక్షులు రామాంజి సైదులు,రాష్ట్ర నాయకులు కందుల సైదులు, మంద వెంకన్నలకు కృతజ్ఞతలు తెలియజేశారు.

1992-93బ్యాచ్ అపూర్వ సమ్మేళనం

నవతెలంగాణ-శాలిగౌరారం



శాలిగౌరారం మండలం గురజాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1992-93 సంవత్సంంలో పదవ తరగతి చదివిన విద్యార్థులు ఆదివారం పాఠశాల ఆవరణలో అపూర్వ సమ్మేళనం జరుపుకున్నారు. దాదాపు 30 ఏండ్ల తర్వాత వారు కలుసుకోవడంతో ఒకరినొకరు ఆప్యాయతతో పలకరిం చు కున్నారు. గత స్మృతులను గుర్తుకు తెచ్చుకొని సంతోషపడ్డారు.తమకు విద్యాబుద్ధులు నేర్పిన అప్పటి గురువులు మారం సంతోష్‌రెడ్డి, చిక్కు చంద్రమౌళి, యాదగిరి, పోషణాచారి, కుర్రె యాదగిరి, ఇంద్రారెడ్డి, కృష్ణారెడ్డి, మారోజు వెంకటాచారిలను ఘనంగా శాలువాలతో సన్మానించి మెమోటోలు అందజేశారు.అందరు కలిసి సహపంక్తి భోజనం చేసి తమ ఆనందాన్ని వ్యక్తం చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో అప్పటి విద్యార్థులు కందుకూరి శ్రీనివాసాచారి, వెంపటి హన్మంత్, కుర్రె నర్సింహారాజు, ఓగోటి కృష్ణ, కోక మల్లయ్య, గౌతమ్, రామాచారి తదితరులు పాల్గొన్నారు.

'విద్యార్థుల భవిష్యత్ కోసమే తాపత్రయం'

నవతెలంగాణ-నిడమనూరు

ఏ ఉపాధ్యాయుడైన విద్యార్థులు మంచి భవిష్యత్తు కోసమే తాపత్రయపడతారనీ ప్రధానోపాధ్యాయులు రామారావు అన్నారు. ఆదివారం మండలంలోని ఎర్రబెల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1985- 86 , 1986-87 ఏడాది పదవ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని పాఠశాలలో నిర్వహించారు. సుమారు 37 ఏళ్ల తర్వాత కలుసుకున్న పూర్వ విద్యార్థులు తమ చిన్ననాటి గుర్తులను నెమరు వేసుకుంటూ ఒకరికొకరు ఆ లింగనాలతో ఆప్యాయంగా పలకరించుకున్నారు. అనంతరం గురువులను పూలదండలతో శాలువాలతో ఘనంగా సన్మానించి మిత్రులకు వీడుకోలు పలికారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి నందికొండ రామేశ్వరి పాఠశాల పూర్వ విద్యార్థులు సురుగురు శ్రీనివాస్ రెడ్డి మీసాల శ్రీనివాస్ వెంకటేశం శ్రీనివాస్ నందికొండ మట్టారెడ్డి చిత్రం వెంకటయ్య చిత్రం ప్రసాద్ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన సమ్మక్క సారలమ్మ జాతర

నవతెలంగాణ-పెద్దవూర

నల్గొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజకవర్గం పెద్దవూర మండలం నీమా నాయక్ తండా పంచాయతీ పరిధిలోని పొట్టిచెలిమ వద్ద వెలసిన గిరిజనుల ఆరాధ్య దైవాలుగా కొలుస్తున్న, సమ్మక్క సారక్క జాతరకు ఆదివారం చివరిరోజు చూడు చిలుకల గట్టు కు తరలి వెళ్లడం తో జాతర ముగిసింది. చివరి రోజు భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. దీంతో ఆలయం ప్రాంగణం భక్తులతో నిండి పోయింది.ఉమ్మడి నల్గొండ, నియోజకవర్గం నుంచే గాకుండా ఆంధ్రప్రదేశ్ నుంచి భక్తులు విశేషంగా దర్శించే సమ్మక్కజాతర కొండాకోనా పరవశించేలా సంభరాలు ముగిసాయి.భక్తులు వన దేవతలకు పసువు, కుంకుమ, లతో బెల్లం, బియ్యం సమర్పించి భక్తులు మొక్కులు చెల్లించు కున్నారు.ఈ జాతర ను ఆర్గనైజర్ గుంజా కృష్ణం రాజు, దేవాలయం అధ్యక్షులు నాగపురి లక్ష్మి రామస్వామి, బోర్డు ఆఫ్ ట్రస్ట్ నాగపురి వెంకట పతి,కమిటీ సభ్యులు వెంకట్ పతిరాజు, సాయి, సంభశివ, ప్రియ దర్శిని, విజయ, లహరి, నమిత,మహా లక్ష్మి వారి ఆధ్వర్యంలో ఘనంగా ఉత్సావాలు ముగిసాయి.

'బ్యాంకు ఉద్యోగులకు క్రీడలు ఎంతో అవసరం'

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

బ్యాంకు ఉద్యోగులకు క్రీడలు ఎంతో అవసరమని, శారీరకంగా ఫిట్ గా ఉంటేనే మానసికంగా కూడా ఫిట్ గా ఉండి బ్యాంక్ విధులు ఎటువంటి ఇబ్బంది లేకుండా నిర్వహించ గలమని ఎస్బిఐ హైదరాబాద్ సర్కిల్ సీజీఎం రాజేష్ కుమార్ అన్నారు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, నల్గొండ జోనల్ కార్యాలయం ఆధ్వర్యంలో పరిపాలన కార్యాలయ స్థాయి క్రీడా వేడుకలు ఆదివారం ఇండోర్ స్టేడియం లో, మేకల అభినవ్ స్టేడియం లో నిర్వహించారు. ఈ క్రీడలను ఆయన జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.ఈ కార్యక్రమంలో నల్గొండ జోన్ డీజీఎం. ప్రశాంత్ కుమార్, బరియార్ 5 రీజియన్ ల రీజనల్ మేనేజర్లు పాల్గొన్నారు.

నాది రమేశ్ మృతి బాధాకరం

నవతెలంగాణ-చింతపల్లి

నాదిరమేశ్ మృతి చాలా బాధాకరమని బీజేపీ దళిత మోర్చ జిల్లా ఉపాధ్యక్షులు గాదరి జంగయ్య అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ రమేశ్ శనివారం రాత్రి దేవరకొండ డిపోకు చెందిన బస్సు ఎక్కి ప్రయాణిస్తుండగా బస్సు డ్రైవర్ అకస్మాత్తుగా బ్రేక్ వేయడంతో కింద జారి పడి రమేశ్ మృతి చెందడం బాధాకరమన్నారు.మృతుని కుటుంబాన్ని ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని కోరారు.

సీసీరోడ్డు నిర్మాణపనులకు శంకుస్థాపన

నవతెలంగాణ-మద్దిరాల

మండలకేంద్రంలో ఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధుల నుండి విడుదలైన రూ.10లక్షల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముక్కాల అవిలమల్లు,ఎంపీటీసీ మార్తా అనితకృష్ణమూర్తి ఆదివారం శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి పార్టీలకతీతంగా ప్రతిఒక్కరూ సహకరించాలన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు నలమాస ఉపేందర్, ఎన్‌ఎస్‌యూఐ మండల అధ్యక్షులు నరేష్, పాక సోమలింగం, మల్లారపు కాశయ్య, గజ్జి యాకయ్య, చలం,వల్లపు రమేష్ పాల్గొన్నారు.



ప్రెస్‌అకాడమీ చైర్మెన్‌గా శ్రీనివాస్‌రెడ్డి ఎన్నిక పట్ల హర్షం

నవతెలంగాణ-తుంగతుర్తి

ప్రెస్ అకాడమీ చైర్మెన్‌గా శ్రీనివాస్ రెడ్డి ఎంపిక కావడం పట్ల తుంగతుర్తి టీయూడబ్ల్యూజే-ఐజేయూ జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు శంకరమంచి రవీందర్‌శర్మ హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన ఆదివారం మాట్లాడుతూ శ్రీనివాస్‌రెడ్డి ప్రెస్ అకాడమీ చైర్మెన్‌గా ఎంపిక కావడం జర్నలిస్టులకు గర్వకారణమన్నారు.ఈయన గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో ప్రెస్ అకాడమీ చైర్మెన్‌గా పనిచేసి జర్నలిస్టుల సంక్షేమం కోసం పనిచేశారన్నారు.జర్నలిజంలో అత్యున్నతమైన ప్రమాణాలను ప్రోత్సహించారన్నారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో పాత్రికేయుల సమస్యలపై ఎన్నో పోరాటాలు చేశారన్నారు.



రూ.15 వేల ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-హుజూర్‌నగర్

పట్టణానికి చెందిన ఫార్‌బాయిల్డ్ రైస్‌మిల్ డ్రైవర్ దడిగల పిచ్చయ్య ఇటీవల అకాల మరణం చెందారు.ఆయన కుటుంబానికి ఐఎన్టీయూసీ కార్మికుల తరఫున సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎరగాని నాగన్నగౌడ్ రూ.15 వేలతో ఆర్థిక సాయం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద కార్మికులకు మంత్రి ఉత్తంకుమార్‌రెడ్డి సహకారంతో ఇండ్ల స్థలాలు వచ్చే విధంగా తన వంతు కృషి చేస్తానన్నారు.కార్మికులకు అండగా ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి ఐఎన్టీయూసీ నిరంతరం పోరాటం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ నియోజకవర్గ అధ్యక్షుడు బెల్లంకొండ గురువయ్య, రైస్ మిల్ డ్రైవర్ యూనియన్ అధ్యక్షులు సలికంటి జానయ్య, ప్రధాన కార్యదర్శి మేకపోతుల వీరబాబు,కె.సుబ్బారావు, అమరబోయిన ప్రసాద్,ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.





విద్యార్థులు ఉన్నతలక్ష్యాలు ఎంచుకోవాలి

- ఘనంగా నాగార్జున ఉన్నత పాఠశాల 32వ వార్షికోత్సవ వేడుకలు

నవతెలంగాణ-నూతనకల్

విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని లక్షసాధన కోసం కృషి చేయాలని ఎంపీపీ భూరెడ్డి కళావతి సంజీవరెడ్డి, మండల విద్యాధికారి రాములు నాయక్ అన్నారు. శనివారం రాత్రి మండలకేంద్రంలోని నాగార్జునఉన్నత పాఠశాలలో పాఠశాల 32వ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వ హించారు.ఈ సంద ర్భంగా వారు పాల్గొని మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే విద్యార్థులు తమ జీవిత లక్ష్యాలను ఎంచుకొని ఆ లక్ష్యం దిశగా ప్రయాణించాలని లక్ష్య సాధన కోసం అహర్నిశలు కృషిచేసి వారి ఉజ్వల భవిష్యత్తుకు పునాదులు వేసుకొని తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. అనంతరం జెడ్పీటీసీ కందాల దామోదర్‌రెడ్డి, ఎస్సై జూకూరు సైదులు మాట్లాడుతూ విద్యార్థులు తమకు ఉన్న వనరులను సరైన పద్ధతులు వినియోగించుకుని రాణించాలన్నారు.అనంతరం విద్యార్థులచే నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు చేసిన,రూప కల్పనలు వేసిన వేషధారణలు చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్, ప్రధానోపాధ్యాయులు మారగాని వెంకన్న, ప్రధానోపాధ్యాయురాలు మారగాని విజయలక్ష్మి,ఎంపీటీసీ పన్నాల రమా మల్లారెడ్డి,మాజీ సర్పంచ్ తీగల కరుణశ్రీ గిరిధర్ రెడ్డి,బండారు లింగారెడ్డి, దేవిరెడ్డి నర్సిరెడ్డి,పాఠశాల పూర్వ విద్యార్థి యాస వెంకట్‌రెడ్డి,మహేశ్వరం వెంకటయ్య పాల్గొన్నారు.

గత ప్రభుత్వ అవినీతిపై సిట్టింగ్‌జడ్జితో విచారణ జరపాలి

నవతెలంగాణ-కోదాడరూరల్

నియోజకవర్గంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయంలో జరిగిన అవినీతిపై, ప్రభుత్వ భూముల కబ్జాలపై సిట్టింగ్ జడ్జితో ఎంక్వయిరీ కమిటీ వేసి విచారణ జరపాలని మాస్‌లైన్ (ప్రజపంథా) కొత్తపల్లి శివకుమార్‌డిమాండ్ చేశారు. ఆదివారం పట్టణంలోని బస్టాండ్ సెంటర్‌లో ఉన్న గాంధీ విగ్రహం వద్ద ఆ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి మాట్లాడారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో తొమ్మిదిన్నరేండ్ల కాలంలో జరిగిన అభివృద్ధి పనుల్లో అధికార పార్టీ నాయకులు, కాంట్రాక్టర్లు ,అధికారులు కలిసి అవినీతికి పాల్పడి అభివృద్ధి పనులను నాణ్యత లేకుండా చేసి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారని ఆరోపించారు. అదేవిధంగా ప్రభుత్వ భూములను కబ్జా చేసి రియల్ ఎస్టేట్ పేరుతోటి వెంచర్లు చేసి వందల కోట్లు సంపాదించుకున్నారన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ కార్యదర్శి మట్టిపల్లి అంజన్న, జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రేణుక, ఐఎఫ్టియు జిల్లా కార్యదర్శి వీరబోయిన రమేష్, ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్, జిల్లా నాయకులు సయ్యద్,పీవైఎల్ జిల్లా నాయకులు వాస కరుణాకర్, గూగుల్ వీరబాబు ,లక్ష్మన్న తదితరులు పాల్గొన్నారు.



రైతు భరోసా ఇవ్వాలి

నవతెలంగాణ-కోదాడరూరల్

సాగు చేస్తున్న ప్రతి సెంటు వ్యవసాయ భూమికి రైతు భరోసా సాయం అందించాలని తెలుగు రైతు సంఘం తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొల్లు వెంకటేశ్వరరావు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా విషయంలో రోజుకో తీరులో వార్తలను ప్రచారంలోకి తెస్తూ రైతులను ఆందోళనకు గురి చేస్తుందని ఆరోపించారు. ఒకరోజు ఐదు ఎకరాల వారికే నని, మరోరోజున సాగులో లేని వ్యవసాయ భూములకు రైతు భరోసా సాయం లేదని ప్రచార మాధ్యమాలలో వస్తున్న వార్తలు రైతులలో గందరగోళం కలిగిస్తున్నాయని చెప్పారు. డీజిల్, విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు, కూలీలు ఖర్చులు విపరీతంగా పెరిగినందున, పండించిన పంటకు గిట్టుబాటు ధర లేనందున, వ్యవసాయం చేయటంతో నష్టం తప్ప లాభం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.



ఘనంగా అపూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ-నూతనకల్

మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆరు నుండి పదవ తరగతి(1978-1979) విద్యనభ్యసించిన విద్యార్థిని విద్యార్థులు ఆదివారం మండల పరిధిలోని నిరసనపెళ్లి అడ్డరోడ్డు ఫంక్షన్‌హాల్‌లో పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా నాటి బాల్యాన్ని నెమరేసుకుని ఆనందంగా గడిపారు.ఈ కార్యక్రమంలో కొలగాని పర్వతాలు ,సంజీవరావు,మంచు వెంకన్న, కొమ్ము వెంకటేశ్వర్లు, రాంరెడ్డి, సుదర్శన్,గోపాల్‌రెడ్డి, బీమిడియుద్ధంరెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

వర్తక వాణిజరంగాల్లో కోదాడను అగ్రస్థానంలో నిలపాలి

- కోదాడ మున్సిపల్ చైర్‌పర్సన్ సామినేని ప్రమీల, డీఎస్పీ శ్రీధర్‌రెడ్డి

నవతెలంగాణ-కోదాడరూరల్

వర్తక వాణిజరంగాల్లో కోదాడను రాష్ట్రంలో అగ్రస్థానంలో నిలపాలని మున్సిపల్ చైర్‌పర్సన్ సామినేని ప్రమీల రమేష్ , డీఎస్పీ శ్రీధర్ రెడ్డి లు అన్నారు. ఆదివారం పట్టణంలోని వర్తక సంఘం భవన్‌లో వర్తక సంఘం నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారంలో ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు.వర్తక వాణిజ్యరంగాల అభివృద్ధితో పట్టణం అభివృద్ధి సాధిస్తుందన్నారు. వర్తక సంఘం ఆర్థిక పురోగతి సాధించే నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలన్నారు. వ్యాపారంలో నైతిక విలువలు పాటించి పేరుపొందాలన్నారు. ఈ సందర్భంగా వర్తక సంఘానికి అధ్యక్షునిగా ఎన్నికైన మేళ్లచెరువు కిషోర్, ప్రధానకార్యదర్శిగా కొత్తూరు పూర్ణచంద్రరావు,కోశాధికారిగా కొత్త శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులుగా బండారు వెంకటేశ్వర్లు,చల్లా విజయ్ శేఖర్,కందిబండ శ్రీనివాసరావు, చిన్న బ్రహ్మం, వంగవీటి శేఖర్, సురేందర్ కుమార్, జాయింట్ సెక్రటరీ చీదేళ్ల సురేష్, సత్యనారాయణ , దుర్గారావు ఇరుకుల్ల రాధాకృష్ణ,గాదంశెట్టి సంతోష్,ఉపకోశాధికారిగా మేళ్లచెరువు వెంకన్నలు ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని మున్సిపల్ చైర్‌పర్సన్ సామినేని ప్రమీల, డీఎస్పీ శ్రీధర్‌రెడ్డి, పట్టణ నాయకులు , వర్తక సంఘం సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పట్టణ నాయకులు సీహెచ్. లక్ష్మీనారాయణరెడ్డి, వంగవీటి రామారావు, పైడిమర్రి సత్తిబాబు, పారాసీతయ్య,యాదా రమేశ్,మేకల శ్రీనివాసరావు, ముత్యాలు, రాయపూడి వెంకటనారాయణ, గాదంశెట్టి శ్రీనివాసరావు,పైడిమర్రి వెంకటనారాయణ, కొత్త వెంకటేశ్వర్లు,సామినేని రమేష్, వంగవీటి నాగరాజు చారు గుండ్ల రాజశేఖర్, గరినే శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.



అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ సమస్యలు పరిష్కరించాలి



నవతెలంగాణ-కోదాడరూరల్

అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ సమస్యలు ప్రభుత్వం పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా కోశాధికారి కోటగిరి వెంకటనారాయణ అన్నారు.ఆదివారం పట్టణంలోని సీఐటీయూ కార్యాలయంలో నిర్వహించిన ఆ సంఘం యూనియన్ సమావేశంలో పాల్గొని మాట్లాడారు.అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్‌కు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని కోరారు.అంగన్వాడీ టీచర్లకు అండ్ హెల్పర్స్‌కు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కనీస వేతనాన్ని అమలు చేయాలని, గత ప్రభుత్వంలో అంగన్వాడీలకు సమ్మె కాలంలో ఇచ్చిన హామీలు అమలు చేయాలనివారన్నారు.అంగన్వాడీ వారికి రిటైర్డ్ బెనిఫిట్స్ కింద టీచర్ కు రూ.5లక్షలు, ఆయాకు రూ.3లక్షలు, పెండింగ్‌లో ఉన్న రూమ్ రెంట్స్ టీఏ,డీఏలు ఇవ్వాలని, పని భారాన్ని తగ్గించాలని వారన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను కూడా అంగన్వాడీ టిచర్ ఆయాలకు వర్తించే విధంగా ప్రభుత్వం ఏర్పాటు చేయాలని వారన్నారు. కొంతమంది అంగన్వాడీలు మాతృ సంస్థ అయిన సీఐటీయూలో చేరారు.అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు.నూతన అధ్యక్షురాలుగా హేమలత,కార్యదర్శిగా కె.రాధతో పాటు పదిమందితో కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఎస్.రాధాకృష్ణ, సీఐటీయూ పట్టణ కార్యదర్శి ఎం.ముత్యాలు, హేమలత, శాంతాబాయి, బుజ్జమ్మ, గంగ, ఉష ,తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ వాటర్ సప్లై వర్కర్స్ యూనియన్ అధ్యక్షునిగా చెరుకు వేణు

నవతెలంగాణ-సూర్యాపేట

మున్సిపల్ వాటర్ సప్లై వర్కర్స్ యూనియన్ అధ్యక్షునిగా చెరుకు వేణు ఎన్నికయ్యారు.ఆదివారం స్థానిక సంఘ కార్యాలయంలో మున్సిపల్ వాటర్ సప్లై వర్కర్స్, లైటింగ్, బోరింగ్ సెక్షన్ యూనియన్ నూతన కమిటీని ఎన్నికల ద్వారా ఎన్నుకున్నారు.ఆ సంఘం అధ్యక్షులుగా చెరుకు వేణు, కార్యదర్శిగా గుండు నాగరాజు లను ఎన్నికల ద్వారా ఎన్నుకోగా కోశాధికారిగా పతాని శ్రీనివాస్ ఏకగ్రీవంగా నియమితులయ్యారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు వేణు మాట్లాడుతూ సంఘం సభ్యుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానన్నారు.తన నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం నూతన కమిటీ సభ్యులను యూనియన్ నాయకులు పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సంఘం కమిటీ అధ్యక్షులు సందనబోయిన రాములు, మున్న నాయక్, మాజీ అధ్యక్షులు సమ్మి, సందీప్, సురేందర్,రాజు, భాస్కర్ , సోమమ్మ, బలరాం, ఉప్పలమ్మ ,నాగరాజు, హరికృష్ణ, రాజు,ఉప్పలయ్య,బ్రహం,మహేష్ తదితరులు పాల్గొన్నారు.



పశువులకు మేతగా ఎండిపోతున్న వరిపొలాలు

నవతెలంగాణ-కోదాడరూరల్

నాగార్జునసాగర్ ఎడమ కాలువ ఆయకట్టు పరిధిలోని కోదాడ మండలంలోని పలు గ్రామాల్లో రైతులు వేసిన వరి పైరు పంట చేతికి వచ్చేసరికి నీరు అందక ఎండిపోయే పరిస్థితి నెలకొన్నది. బోర్లలో, బావుల్లో భూగర్భ జలాలు అడుగంటి పోయేసరికి రైతులు చేసేదేమీ లేక కొంతమేర పంటపై ఆశలు వదులుకొని పశువులకు మేతగా మేపుతున్నారు. సాగర్ నుండి ఒక తడి నీరు విడుదల చేసి ఎండిపోతున్న పంట పొలాలను ఆదుకోవాలని పలువురు రైతులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.



గ్యాస్ సిలిండర్ పథకానికి బడ్జెట్ కేటాయించడం పట్ల హర్షం

నవతెలంగాణ-తిరుమలగిరి

ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం సోనియా గాంధీ ప్రకటించిన ఆరు గ్యారెంటీలలో రూ.500 లకే గ్యాస్ సిలిండర్ పథకంకు రూ.80 కోట్ల రూపాయల బడ్జెట్ కేటాయించడం పట్ల కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఎలిసోజు నరేష్ ఆదివారం హర్షం వ్యక్తం చేశారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా సోనియా గాంధీ ప్రకటించిన 6 గ్యారంటీల్లో ఒక్కటొకటిగా అమలవుతున్న పథకాలు. వాటిలో రూ.500 గ్యాస్ సిలిండర్ పథకం కోసం రాష్ట్ర ప్రభుత్వం శనివారం నిధులు విడుదల చేసిందన్నారు. ఈ మేరకు 80 కోట్ల రూపాయలు విడుదల చేస్తూ ఆహారం, ప్రజా పంపిణీ శాఖ నుంచి ఉత్తర్వులు జారీ అయ్యాయన్నారు.రూ 500 గ్యాస్ పథకాన్ని ఈనెల 27 నుంచి అమలు చేసేందుకు రేవంత్ ప్రభుత్వం సంకల్పిస్తూ ఈ క్రమంలో నిధులు విడుదల చేసిందని సబ్సిడీ పథకం అమలు కోసం 80 కోట్ల రూపాయలు గ్యాస్ ఏజెన్సీ ఖాతాలో పడనున్నాయన్నారు.



ఇంటిస్థలంతో ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలి

నవతెలంగాణ-గరిడేపల్లి

అర్హులైన పేద ప్రజలకు ఇంటి స్థలంతో పాటు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ఎస్ కే.యాకుబ్ డిమాండ్ చేశారు.ఆదివారం మండలపరిధిలోని మంగాపురం గ్రామంలో రాయిని గూడెం గ్రామ మాజీ సర్పంచ్ రాచమళ్ల రామస్వామి అధ్యక్షతన నిర్వహించిన పార్టీ జనరల్ బాడీ సమావేశంలో ఆయన మాట్లాడారు.బీఆర్ఎస్ ప్రభుత్వం 2016లో సమగ్ర సర్వే చేసి రాష్ట్రవ్యాప్తంగా 30 లక్షల కుటుంబాలకు ఇంటి స్థలాలు లేవని నివేదికనిచ్చిందన్నారు.దాని ఆధారంగా ప్రతి కుటుంబానికి 120 గజాల స్థలాన్నిచ్చి, ఎస్సీ ఎస్టీలకు స్థలంతో పాటు రూ.6 లక్షలివ్వాలని కోరారు.2023 ఎన్నికల హామీలలో భాగంగా కాంగ్రెస్ పార్టీ ప్రతి పేద కుటుంబానికి స్థలంతో పాటు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇస్తామని హామీ ఇచ్చిందన్నారు. ఆరు గ్యారెంటీల్లో ఇది కూడా అమలు చేయాలని కోరారు.ఈ సమావేశంలో కార్యక్రమంలో బూర చిన్న, ధరావత్ పంతులు, బానోతు లాలు, నిర్మల, సైదమ్మలక్ష్మిపద్మ నాగయ్య,కోటియా,రావూరి మంగయ్య,భీమ్లా తదితరులు పాల్గొన్నారు.



ఉచిత కంటి వైద్యశిబిరం విజయవంతం

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

ప్రముఖ కార్పొరేట్ ఆస్పత్రుల ఆధ్వర్యంలో నిర్వహించే ఉచిత వైద్య శిబిరాలను జర్నలిస్టులు సద్వినియోగం చేసుకొని అనారోగ్య సమస్యలను దూరం చేసుకోవాలని రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు దండ శ్యాంసుందర్‌రెడ్డి అన్నారు.ఆదివారం స్థానిక పెన్షనర్స్ భవనంలో ప్రభుత్వ ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగులు, జర్నలిస్టులు వారి కుటుంబ సభ్యులకు హైదరాబాదుకు చెందిన మెడివిజన్ ఆస్పత్రి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్యశిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు.ప్రభుత్వ ఉద్యోగులు రిటైర్డ్ ఉద్యోగులు జర్నలిస్టులు తమ హెల్త్ కార్డు ద్వారా ఎంత పెద్ద రోగమైన పైసా ఖర్చు లేకుండా కార్పొరేట్ వైద్యం పొందవచ్చన్నారు.ఈ కార్యక్రమంలో హైదరాబాద్ మెడివిజన్ ఆస్పత్రి వైద్యులు రెహానా, సంతోష్, వాసు, ఆర్గనైజర్‌ఖలీల్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక అన్నదానం

నవతెలంగాణ-అర్వపల్లి

మండలకేంద్రంలోని శ్రీ యోగానంద లక్ష్మీనర్సింహస్వామి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని కాంగ్రెస్ జిల్లా మహిళా అధ్యక్షురాలు తిరుమల ప్రగడ అనురాధ కిషన్‌రావు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.దేవాలయాన్ని ఆమె సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమెను దేవాలయ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో సన్మానించారు.ఈ కార్యక్రమంలో చైర్మెన్ అనిరెడ్డి రాజేందర్‌రెడ్డి, సీనియర్ నాయకుడు బైరబోయినమహారాజు, రాగి అనిల్, రాంబాబు ఆచార్యులు పవనాచార్యులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ-ఆత్మకూరుఎస్

మండల పరిధిలోని ఇస్తాలపురం గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాల 1986-87 సంవత్సరం ఏడవ తరగతి బ్యాచ్ విద్యార్థులు ఆదివారం స్థానిక ప్రాథమికోన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు.పుప్పాల వీరన్న అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గురువులు సాగి అప్పారావు సిహెచ్ రామనాథం జి సుధాకర్ రెడ్డి జి పుల్లయ్య కే సత్తిరెడ్డి.విద్యార్థులు తూడి వెంకటేశ్వర్లు ఎ. వెంకటేశ్వరరావు ఇరుగు ముత్తయ్య పుప్పాల వెంకన్న పి.కృష్ణమాచారి పి. నాగేశ్వరావు ఎండీ హుస్సేన్ తోట వెంకట నారాయణ,తోట వెంకన్న ఉపేంద్ర రాధిక అండమ్మ లక్ష్మి పాల్గొన్నారు.





కన్నుల పండువగా సీతారామచంద్ర స్వామి వారి కల్యాణం

నవతెలంగాణ-హుజూర్‌నగర్

పట్టణంలోని ఫణిగిరి గట్టు స్వయవ్యక్త బ్రహ్మోత్సవాలలో కీలకమైన స్వామి వారి కల్యాణం ఆదివారం ఉదయం భక్త సమక్షంలో కన్నులపండువగా నిర్వహించారు.యాగ్నికులు వేదాంత మోహనాచార్యుల సమక్షంలో సమక్షంలో ఆలయ ప్రధాన అర్చకుడు నరగిరినాధుని నరసింహచార్యుల ఆధ్వర్యంలో వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య కల్యాణం నిర్వహించారు రామనామస్మరణతో ఆలయపరిసరాలు మారుమోగాయి దేవాదాయ శాఖ తరపున ఈవో కొండారెడ్డి పట్టు వస్త్రాలు ముత్యాల తలంబ్రాలు స్వామి వారికి సమర్పించారు.సంప్రదాయం ప్రకారం విశ్వక్సేనారాధన వాసుదేవ పుణ్యాహవాచనం వంటి క్రతువులు నిర్వహించారు.ఈ సందర్భంగా సాంస్కృతిక వేదికపై రంగస్థలం కళాకారుల డ్యాన్స్ బేబీ డాన్స్ కార్యక్రమం అన్నమయ్య భజన మండలి ఆలపించిన భక్తిగీతాలు భక్తులను ఆకర్షించాయి.కార్యక్రమంలో స్థానాచార్యులు దామోదరాచార్యులు, రామకృష్ణ మాచార్యులు, జగన్నాథచార్యులు, రంగా భట్టాచార్యులు, కృష్ణమోహన్, శ్రీనివాసరావు, వెంకట్‌రెడ్డి,ఆదినారాయణరెడ్డి, ఆలయ సిబ్బంది శ్రీనివాస్, సీత, ప్రముఖులు, అన్నమయ్యభజన మండలి నిర్వాహకులు గుండా సుశీల, బాచిమంచి కొండయ్య అనంతలక్ష్మి,చప్పిడి భిక్షం, ఆకులరాము, రజిని, దామెర్ల అనంతలక్ష్మి,సరస్వతి, సత్యవతి, శ్రావణి, అంధాలు, సుబ్బమ్మ, భద్రాచలం,ఎం.శ్రీను తదితరులు పాల్గొన్నారు.



వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ ఎన్నిక జరిగేనా...?

- అవకాశం కల్పించాలి కొండా పూర్ణచందర్‌రావు

నవతెలంగాణ-కోదాడరూరల్

వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ పదవి కోసం ఆశావహులు ఎదురుచూస్తున్నారని,అవకాశం కల్పించాలని ఎవరి పైరవీలు వారు చేసుకుంటున్నారు.కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు కొండా పూర్ణచంద్రరావు మంత్రి ఉత్తంకుమార్‌రెడ్డి కలిసి విన్నవించుకున్నట్లు సమాచారం.ఇంకా అనేకమంది నియోజకవర్గం నుండి పైరవీలు నడుస్తున్నాయని చర్చ జోరుగా జరుగుతుంది. గతంలో కొనసాగిన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ బుర్ర సుధారాణి పుల్లారెడ్డి పదవి కాలం పూర్తవడంతో మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ ఎన్నిక జరగలేదు.దీంతో వ్యవసాయ మార్కెట్ అభివృద్ధి కుంటుపడింది. ఈసారి చైర్‌పర్సన్ పదవికి ఎస్సీ మహిళ రిజర్వేషన్ కావడంతో తమకు కేటాయించాలని కొండా పూర్ణచందర్‌రావు గట్టిగా ప్రయత్నాలు సాగిస్తున్నారు.



పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ-నూతనకల్

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి(1994-1995) విద్యనభ్యసించిన విద్యార్థిని విద్యార్థులు ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా చిన్ననాటి తీపి జ్ఞాపకాలను గుర్తుచేసుకొన్నారు..ఆనాడు విద్యను బోధించిన గురువులను ఘనంగా శాలువాలతో సన్మానించారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో తొణుకునూరు సైదులు గౌడ్, కనకట యాదగిరి బొందయ్య జయ కుమార్,లింగయ్య, ఏనుగ మధు, అశోక్,ఉమా,మాధవి,కరుణ, అరుణ,మురళి,రమేష్,మల్లేష్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

నవతెలంగాణ-చిలుకూరు

విద్యార్థినీ విద్యార్థులే ఉపాధ్యాయులై పాఠాలు బోధించిన సంఘటన మండల పరిధిలోని గ్లోబస్ ఇంటర్నేషనల్ పాఠశాలలో ఆదివారం స్వపరిపాలన దినోత్సవం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆ పాఠశాల ప్రిన్సిపాల్ ఉపేందర్ మాట్లాడారు.ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా పాఠశాలలో స్వాపరి పాలన దినోత్సవం జరుపుకోవడం వలన విద్యార్థిని విద్యార్థులే ఉపాధ్యాయులుగా తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు.9వ తరగతి విద్యార్థిని విద్యార్థులు పదో తరగతి విద్యార్థిని విద్యార్థులకు స్వాగతం పలికారు. అనంతరం పాఠశాలలో అనేక సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహి ంచారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సత్యనారాయణ, శ్రీనివాసరావు, శ్రీనివాసరావు, ఓరుగంటి కిట్టు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

26న వ్యకాస వర్క్‌షాప్‌ను జయప్రదం చేయండి

నవతెలంగాణ-సూర్యాపేట

ఈనెల 26న కోదాడ పట్టణంలోని సుందరయ్యభవన్‌లో జరిగే తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా స్థాయి వర్క్‌షాప్‌ను జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సమావేశానికి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు, మండల, గ్రామ అధ్యక్ష, కార్యదర్శులను ఆహ్వానిస్తున్నామని తెలిపారు.ఈ వర్క్‌షాప్‌కు ముఖ్య అతిథులుగా సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి.నాగయ్య, తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకులు మల్లు నాగార్జున్‌రెడ్డి హాజరవుతున్నారని పేర్కొన్నారు.

బహుజన రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలి

నవతెలంగాణ-అర్వపల్లి

మార్చి 10వ తేదీన సూర్యాపేటలోని పబ్లిక్‌గార్డెన్‌లో జరిగే బహుజన మహాసభ రాష్ట్ర ప్రధాన మహాసభ విజయవంతం చేయాలని కోరుతూ మండల కేంద్రంలో ఆదివారం ఈదుల వీరపాపయ్య ఆధ్వర్యంలో కర పత్రాలను విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో బహుజన మహాసభ రాష్ట్ర నాయకులు బత్తులవెంకన్న,నారబోయిన వెంకట్‌యాదవ్, బుడగ మల్లేష్ యాదవ్,మాతంగి ప్రవీణ్ మాదిగ, మర్రి ప్రవీణ్,సైదులు పాల్గొన్నారు.

3
నవతెలంగాణ
యాదాద్రి భువనగిరి
సోమవారం | ఫిబ్రవరి 26, 2024 | www.navatelangana.com

వివాహ వేడుకలో ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి



నవతెలంగాణ-ఆలేరుటౌన్

కాంగ్రెస్ పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిల కుమారుడు వైఎస్.రాజారెడ్డి వివాహం అట్లూరి ప్రియ రిసెప్షన్ వేడుకకు మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి హాజరై, నూతన వధూవరులను ఆశీర్వదించి పూలబొకే అందజేశారు. అక్షింతలు వేసివివాహ మహోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

సీనియర్ విద్యార్థులకు వీడ్కోలు

నవతెలంగాణ-రాజపేట



మండలంలోని శ్రీ సరస్వతి జూనియర్ కళాశాలలో ఇంటర్ సీనియర్ విద్యార్థులకు శనివారము వీడుకోలు సమావేశం స్థానిక శ్రీ సరస్వతీ జూనియర్ కళాశాలలో కళాశాల ప్రిన్సిపల్ సోమసాని సురేందర్ అధ్యక్షతనఏర్పాటు చేసారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కరస్పాండెంట్ శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు జీవితంలో తమకంటూ ఒక లక్ష్యం ఏర్పాటు చేసుకొని జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు. ఆటపాటలతో విద్యార్థిని విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరింప చేశాయి. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు గుర్రం పాండు, నగేష్, కృష్ణ, రవి, శ్రీను, పునరాజ్, మాధురి, కరుణాకర్,అనిల్, ప్రశాంత్, శ్రావణ్ ,లావణ్య, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

వైజాగ్‌లో 'కారు'.. గోవాలో 'హస్తం'

- భువనగిరి మున్సిపాలిటీలో చైర్మెన్ ఎన్నిక రసవత్తరం

నవతెలంగాణ-భువనగిరి



యాదాద్రి భువనగిరి జిల్లాలో భువనగిరి మున్సిపాలిటీలో ఈనెల 28న చైర్మెన్ ఎన్నికపై నోటిఫికేషన్ కలెక్టర్ విడుదల చేశారు. అందులో భాగంగా వివిధ పార్టీల సమీకరణలు జోరందుకున్నాయి బీఆర్ఎస్ చెందిన కౌన్సిలర్లు 8 మంది వైజాగ్ పర్యటనలో ఉన్నట్లు సమాచారం. అదేవిధంగా కాంగ్రెస్‌కు చెందినవారు గోవాలో ఉన్నట్లు తెలిసింది బీజేపీకి చెందిన కౌన్సిలర్లు ప్రస్తుతం తటస్థంగా ఉన్నారు. కాంగ్రెస్ పార్టీలో మూడు గ్రూపులుగా ముందుకు పోతున్నారు. పోత్నక్ ప్రమోద్ కుమార్, తంగళ్ళపల్లి శ్రీవాణి రవికుమార్, పొత్తంశెట్టి వెంకటేశ్వర్లు చైర్మన్ పదవి కోసం పోటీ పడుతున్నారు. బీఆర్ఎస్ పార్టీ నుండి మొదటి నుండి చైర్మెన్ ఎన్నిక కావాలనే ఉద్దేశంతో కౌన్సిలర్ ఎండి అజీముద్దీన్ సొంత పార్టీ పైనతిరుగుబాటు వ్యక్తం చేసి అవిశ్వాసం ప్రకటించారు. బీఆర్ఎస్ పూర్తి మద్దతు ఇచ్చిన కొందరు బిజెపి కౌన్సిలర్లు ప్రస్తుతం జిల్లా నాయకత్వం మారడంతో తటస్థంగా ఉన్నారు.

ఐక్యంగా ఉంటే కాంగ్రెస్ చేతిలో చైర్మెన్ పదవి..

కాంగ్రెస్ కౌన్సిలర్లు అందరూ ఐక్యంగా ఉంటే చైర్మన్ పదవి సునాయాసంగా దక్కుతుంది. తమ పార్టీ బలంతో పాటు ఇటీవల కొందరు కాంగ్రెస్ పార్టీలో కౌన్సిలర్లు చేరారు. కాంగ్రెస్ బలం 17 కు చేరుకుంది. మరికొందరు ఐక్యంగా ఉంటే వేరే పార్టీకి చెందిన ఇతర కౌన్సిలర్లు ఓటు వేయడానికి సిద్ధంగా ఉన్నారు. గ్రూపుల వివాదంతో ఒక తాటిపైకి రాలేకపోతున్నారు. అదే తరహాలో బిఆర్ఎస్ పార్టీ కి చెందిన 8 మంది మాత్రమే వైజాగ్ వెళ్లారు మిగతావాళ్లు ఆచితూచి అడుగులు వేస్తున్నారు. బిఆర్ఎస్ పార్టీకి చెందిన కౌన్సిలర్లు నలుగురు పట్టణంలోని హుస్నాబాద్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు గుండెగల ఎల్లయ్య శిబిరంలో ఉన్నట్టు సమాచారం. బిజెపి బిఆర్ఎస్ కౌన్సిలర్ అజీమ్ కు మద్దతు ఇస్తే తము కూడా చైర్మన్ పదవి కోసం మద్దతిస్తామని చెప్పి వారు భువనగిరి లోనే ప్రస్తుతానికి ఉన్నారు. భువనగిరి లో ఉన్న నలుగురు కౌన్సిలర్లు గత చైర్మన్ ఎనబోయిన ఆంజనేయులు, వైస్ చైర్మన్ చింతల కిష్టయ్య, టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు కౌన్సిలర్ ఏవి కిరణ్ కుమార్, మరొక కౌన్సిలర్ చెన్న స్వాతి మహేష్ లను పూర్తిగా వ్యతిరేకిస్తున్నారు. వారి మద్దతు అవసరం లేదని బిజెపి మద్దతు తెచ్చుకోమని అజీమ్ కు సూచన చేసినట్లు సమాచారం. అజీమ్ ను గెలిపించడానికి అర్బన్ కాలనీ కి చెందిన టిఆర్ఎస్ నాయకులు గంటపాక జంగయ్య వినోదులు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. కాంగ్రెస్ కౌన్సిలర్లు అత్యధికమంది ప్రమోద్ వైపు ఉన్నారు. కౌన్సిలర్ పొతంశెట్టి వెంకటేశ్వర్లు పోటీ పడితే మధ్యస్థంగా తంగళ్ళపల్లి శ్రీ వాణి దక్కించుకునే అవకాశం ఉందని పలువురు చర్చించుకుంటున్నారు.

ఉద్రిక్తత నెలకొనే పరిస్థితులు !

కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీకి చెందిన కొందరు పార్టీ నిర్ణయాన్ని బేకతరు చేస్తూ కౌన్సిలర్లు పలువురి దగ్గర డబ్బులు తీసుకున్నట్లు సమాచారం. 10 నెలల పదవి కోసం సుమారు రెండుకోట్ల కు పైగా ఇప్పటికే ఖర్చయినట్లు సమాచారం. . మరింత పెరిగే అవకాశం ఉంది. కాంగ్రెస్ పార్టీలోనే ముగ్గురు చైర్మన్ పదవి కోసం డబ్బులు అడ్వాన్స్ కి ద ఇచ్చినట్లు తెలిసింది ఈ డబ్బుల వ్యవహారం ఎంతవరకు దారితీస్తుందో వేచి చూడాల్సిందే ముందుగా మద్దతు ఇస్తామని ప్రకటించిన కొందరు అటు ఇటుగా వెళ్లిపోవడంతో ఎన్నిక సమయంలో ఉద్రిక్తత నెలకొనే పరిస్థితులు ఉన్నాయి ఈ విషయంపై ఎన్నిక సమయంలో ప్రభుత్వ అధికారులు పోలీసు బందోబస్తు పెద్ద ఎత్తున ఏర్పాటు చేయడంతో పాటు కౌన్సిలర్లకు రక్షణ కల్పించవలసిన అవసరం ఉంది. చైర్మన్ తో పాటు వైస్ చైర్మన్ ఎన్నికపై పలు ఆలోచనలు ఉన్నాయి బిజెపికి వైస్ చైర్మన్ ఇస్తామని రెండు గ్రూపులు ప్రకటించాయి. బిజెపి కౌన్సిలర్లు ఒక అడుగు ముందుకు వేసి చైర్మన్ పదవి తమకు కావాలని డిమాండ్ చేస్తున్నారు. పార్టీలకతీతంగా తమ అనుకూలమైన నాయకులు చైర్మన్ పదవి దక్కించుకోవాలని స్నేహితులు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు.



పూర్వ విద్యార్థుల ఆత్మీయసమ్మేళనం

నవతెలంగాణ-రాజపేట

మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో ఆదివారం 1969-70 ఎస్ఎస్‌సీ పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం చేపట్టారు. 54 సంవత్సరాల తర్వాత పదవ తరగతి విద్యార్థులు అదే పాఠశాలలో కలిసి ఉదయం సాయంత్రం వరకు ఆనందంగా గడిపారు. విద్య నేర్పిన గురువులు బంధువుల శేషారెడ్డి, రేపల్లి కృష్ణమూర్తి, పుల్లయ్యలను శాలువా ఓలమాల జ్ఞాపకతో సత్కరించి ఆశీర్వాదం పొందారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు బూరుగు మహేందర్‌రెడ్డి, బిల్ల రాములు, చంద్రమౌళి, సోమసాని సిద్దయ్య, నంగునూరి రాజ, ముక్క సిద్దయ్య పాసికంటి జయమ్మ, పుట్ట దశరథ, మాశెట్ట కృష్ణమూర్తి రేపాక లక్ష్మీనారాయణ లింగాల బుచ్చయ్య, ఠాగూర్ నర్సింగ్ భాన్సింగ్, బెడిద అమరేశ్వరి, తంగళ్ళపల్లి పాండురంగా చారి,సయ్యద్ ఖతీజా ఖాతూన్, తత్తరి యాదగిరి, రాపోల్ మోహన్ రెడ్డి,పంపరి సత్యనారాయణ, కానుగంటి రంగమ్మ, చాడ మల్లారెడ్డి,ఆర్ లక్ష్మీకాంతరెడ్డి, ఊట్కూరి రామ నరసయ్య,బల్ల భాగ్యమ్మ, రాపోలు సత్యారెడ్డి, గజ్జల ప్రసన్న,ఎక్కలదేవి జ్ఞానేశ్వర్, రాపోలు మహేందర్ రెడ్డి, మంచాల బాలయ్య, బీర్రు సదానందం, బల్ల దామోదర్, ప్యాటఆగయ్య, రాపోలు రాజిరెడ్డి, లెక్కల మాధవరెడ్డి, ఎల్లోజు నరసింహాచారి, పగడాల గణేష్ తదితరులున్నారు. వందన సమర్పణ సిద్దయ్య నిర్వహించగా, జనగణమన జాతీయగీతంతో కార్యక్రమాన్ని ముగించారు.

నిరంతర పోరాటయోధుడు దొడ్డమొని చంద్రం

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి



నిరంతర పోరాట యోధుడు దొడ్డమొని చంద్రం ఆదివారం గుండెపోటుతో మృతిచెందారు. చంద్రం మృతి పట్ల పలువురు ప్రముఖులు మాట్లాడుతూ.. విద్యార్థుల హక్కుల కోసం నిరంతరం శ్రమిస్తూ పోరాట స్ఫూర్తిని మెండుగా నింపుకొని ఉద్యమ కాగడల రగిలాడని, సీపీఐ(ఎం) పార్టీ భావజాలాలను నిలువెల్లా పునికి పుచ్చుకొని ఆ పంతాలో నడుస్తూ అనతి కాలంలోనే డివైఎఫ్ఐ భువనగిరి డివిజన్ అధ్యక్షునిగా ఎదిగి రాజకీయంగా ఉన్నత శిఖరాలకు చేరుకునే మార్గాన్ని అన్వేషించాడన్నారు. అనంతరం ప్రజాశక్తి దినపత్రికలో విలేకరిగా చేరి సుదీర్ఘకాలం అనేక కథనాలు రాస్తూ ప్రజల పక్షాన నిలబడి తన కలం ద్వారా గళాన్ని వినిపించాడు. తెలంగాణ మలిదశ ఉద్యమంలో కీలకపాత్ర పోషించారు ఎన్నోసార్లు పోలీస్ స్టేషన్లో కేసులు జైలు వెళ్లాడు. ఉద్యమ సమయంలో టిఆర్ఎస్ పార్టీ పక్షాన పోరాటాన్ని కొనసాగించాడు. కోనపురి ఐలయ్య (సాంబశివుడు) కోనపురి రాముల సహచర్యంతో ఉద్యమంలో చురుకైన పాత్రను కొనసాగించాడు. భువనగిరి మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా రెండు పర్యాయాలు కొనసాగి రైతులకు అందుబాటులో ఉండేవాడు. పోచంపల్లి పెద్ద చెరువు నీటి సంఘం చైర్మన్ గా కూడా ఆయన చేసిన సేవలు నిరంతరం స్లాగనీయం. నిలువెల్లా ఉద్యమ సారుత్యాన్ని ఉద్యమ పంతాన్ని నింపుకున్న చంద్రం హఠాత్తుగా గుండెపోటుతో మరణించడం నిజంగా ఉద్యమ నేపథ్యానికే తీరని లోటు. దొడమోని చంద్రం హఠాత్తుగా మరణం మాజీ ఎమ్మెల్యే పైల శేఖర్ రెడ్డి జెడ్పి చైర్మన్ సందీప్ రెడ్డి లింగం యాదవ్ ఎంపీపీ మాడుగుల ప్రభాకర్ రెడ్డి వైస్ ఎంపీపీ పాక వెంకటేశం విజయలక్ష్మి లింగస్వామి టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పార్టీ శ్రేణులు తెలంగాణ ఉద్యమ నాయకుల నాయకులు పార్థదేహానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించారు కుటుంబ సభ్యులను ఓదార్చే

మాజీ సర్పంచ్‌కి సన్మానం

నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో ఆదివారం మండలపరిధిలోని పంతంగి గ్రామ మాజీ సర్పంచ్ బాతరాజు సత్యంను 1992-93 పదో తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు పూలమాలలు, శాలువాలు, మెమోంటోలు అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు పూర్వ విద్యార్థులు మాట్లాడారు. పంతంగి సర్పంచ్‌గా ఐదు సంవత్సరాలు విజయవంతంగా చేయడం పట్ల ఆనందం వ్యక్తంచేశారు. గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేశారని తెలిపారు. ఒకరికొకరు చిన్ననాటి తీపి కబుర్లు గుర్తుచేసుకుంటూ ఆనందంతో గడిపారు. ఈ కార్యక్రమంలో బోయ గణేశ్, అనంతుల అయిలయ్య, రమేశ్, బీర్ల అశోక్, జాజుల కిశోర్, బోయ మల్లేశ్, రవీందర్, శ్రీనురెడ్డి, వెంకటాచారి, నామ గణేశ్, బాతరాజు రవికుమార్, ఎమ్‌డి.జహంగీర్ పాల్గొన్నారు.

ఛత్రపతి శివాజీ విగ్రహావిష్కరణ

నవతెలంగాణ-భువనగిరి

హిందూ వాహిని పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక నల్లగొండ చౌరస్తా వద్ద ఛత్రపతి శివాజీ విగ్రహాన్ని ఆవిష్కరించారు ఈ ప్రాంత కమిటీ సభ్యులు గీస ఆనంద్, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి గారు బిజెపి జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్ హిందువాహిని జిల్లా అధ్యక్షులు బీసుకుంట్ల శివ గణేష్, పట్టణ అధ్యక్షులు ఊదరి రామరాజు హిందూవాహిని కార్యకర్తలు కడారి శివ,ఉడుతల భరత్ రామగోని భాను, హేమంత్ కందాడి శ్రీధర్, ఉప్పు అనిల్ , సాయి గణేష్ పాల్గొన్నారు

చిన్నారులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే

నవతెలంగాణ-రామన్నపేట

రామన్నపేట పట్టణానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ పట్టణ కార్యదర్శి జాడ సంతోష్ కుమార్ కుమారుడి నూతన దోతి, పట్టువస్త్రాలంకరణ కార్యక్రమానికి ఆదివారం స్థానిక మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య హాజరై చిన్నారులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పోషబోయిన మల్లేశం, పట్టణ అధ్యక్షుడు పోతరాజు సాయి కుమార్, మాజీ ఎంపీటీసి సాల్వేర్ అశోక్, నాయకులు ఎస్ కే చాంద్, బొడ్డు ఆల్లయ్య, మిర్యాల మల్లేశం, బాలగోని శివ, రామిణి లక్ష్మణ్, దుండగుల సమ్మయ్య, ఎండి ఎజాస్, సల్ల సత్య ప్రకాష్, అనంత చారి, ఆవుల శ్రీధర్, గర్దాస్ విక్రమ్, జాల అమరేందర్ రెడ్డి, చెరుకు ఉపేందర్, శివరాత్రి కుమార్, కోక్కు సాయి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పాఠశాల వార్షికోత్సవం

నవతెలంగాణ-బొమ్మలరామారం

బొమ్మలరామారం మండలంలోని మర్యాల గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఘనంగా వార్షికోత్సవ కార్యక్రమం నిర్వహించారు.ముఖ్య అతిథులుగా ఎంఎల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డికి హాజరై విద్యార్థులకు బహుమతులను అందించారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ... క్రమశిక్షణతో కూడిన విద్య నేర్చుకోవాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం చిన్నారులు చేసిన నృత్యాలు అందరిని ఆకట్టుకున్నాయి.జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో వార్షికోత్సవాన్ని పాఠశాల యాజమాన్యం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ జె.కృష్ణ, ప్రధానోపాధ్యాయురాలు నిర్మల జ్యోతి, పాఠశాల ఉపాధ్యాయులు సిబ్బంది, టీచర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

గృహప్రవేశానికి హాజరైన హరిశంకర్

నవతెలంగాణ-ఆలేరుటౌన్

బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సుదగాని ఫౌండేషన్ చైర్మెన్ సుదగాని హరిశంకర్‌గౌడ్ ఆదివారం తన మిత్రుడు, సన్నిహితుడైన అంతటి వినయ్ కుమార్ నూతనగృహ ప్రవేశ కార్యక్రమం నిర్వహించగా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గృహప్రవేశ పూజలో పాల్గొని వారికి శుభాకాంక్షలు, అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సుధగాని ఫౌండేషన్ సభ్యులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

టీఆర్ఎస్ హయాంలో అనేక పథకాల అమలు

నవతెలంగాణ-భూదాన్ పోచంపల్లి

ఏ రాష్ట్రంలో అమలు చేయలేని సంక్షేమ పథకాలు తెలంగాణ రాష్ట్రంలో అమలు చేసి ప్రజలకు మంచి పరిపాలన అందించిన చరిత్ర టీఆర్ఎస్ ప్రభుత్వానికి, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కిందని బడుగుల లింగం యాదవ్ అన్నారు. ఆదివారం విలేకరుల సమావేశం మాట్లాడుతూ గత ప్రభుత్వాలలో జరగని అభివృద్ధి తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రాష్ట్రం ఎంత అభివృద్ధి చెందిందో ప్రజలకు తెలుసు అన్నారు సంక్షేమ పథకాలు రైతు రుణమాఫీ రైతుబంధు రైతు బీమా ఉచిత విద్యుత్ పెన్షన్లు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ఏ రాష్ట్రంలో లేని సంక్షేమ పథకాలు తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వం అమలు చేసి ప్రజలకు మేలు చేసిందన్నారు పది సంవత్సరాల కాలంలో ఐటీ రంగం ప్రాజెక్టులు చెరువులు అభివృద్ధి చేసిన ఘనత కేసీఆర్ అన్నారు ప్రజలు రెండుసార్లు గెలిపించి మూడోసారి ఎందుకు ఓడించారో తెలియదన్నారు రైతులు పండించిన పంటను కొనుగోలు చేసి డబ్బులను రైతు ఖాతాలో జమ చేసిన ప్రభుత్వమన్నారు ప్రజల మధ్య ఉంటూ ప్రజా సంక్షేమ కోసం నిరంతరం ఉద్యమం చేస్తామన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ మాడుగుల ప్రభాకర్ రెడ్డి వైస్ ఎంపీపీ పాక వెంకటేశం మండల పార్టీ అధ్యక్షులు పాటి సుధాకర్ రెడ్డి సింగల్ విండో చైర్మన్..కందాల భూపాల్ రెడ్డి మున్సిపల్ వైస్ చైర్మన్ లింగస్వామి శ్రీనివాస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పల్లెపల్లెనా గ్రంథాలయాలు ఏర్పాటు చేయాలి

- పద్మ శ్రీ అవార్డు గ్రహీత డా. కూరెళ్ల విఠలాచార్య



నవతెలంగాణ-రామన్నపేట

కంప్యూటర్, ఇంటర్నెట్, సెల్ ఫోన్ రాజ్యమేలుతున్న నేటి సమాజంలో పుస్తకాన్ని పట్టుకొని చదివే తీరిక లేకుండా పోతున్న ఈ తరుణంలో పల్లె పల్లెన గ్రంథాలయాలను ఏర్పాటు చేసి ప్రతి ఒక్కరు పుస్తకాన్ని చదివే విధంగా, పుస్తకం విలువ తెలిసే విధంగా ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా యువతను ప్రోత్సహించాలని పద్మశ్రీ అవార్డు గ్రహీత డాక్టర్ కూరెళ్ళ విఠలాచార్య సూచించారు. యాదాద్రి జిల్లా చౌటుప్పల్ మండలం జైకేసారం గ్రామంలోని శివాని ట్యూషన్ అకాడమీ విద్యార్థులు ఆదివారం రామన్నపేట మండలం వెల్లంకిలోని ఆచార్య కూరెళ్ళ గ్రంథాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆర్టీఐ రక్షక్ వ్యవస్థాపక అధ్యక్షులు ఆర్టీఐ సతీష్ విద్యార్థులకు రెండు లక్షలకు పైగా పుస్తకాలతో ఏర్పాటు చేసిన ఆచార్య కూరెళ్ళ గ్రంథాలయంలోని పుస్తకాల అన్ని విభాగాలను విద్యార్థులకు చూపించి, వివరించారు. గ్రంథాలయ అవిశ్యకతను వారికి తెలియచేశారు. చిన్నారులను డాక్టర్ కూరెళ్ళ విఠలాచార్య మెమోంటోతో సత్కరించి ఆశీర్వదించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జై కేసారం గ్రామంలో ఆర్టీఐ రక్షక్ చౌటుప్పల్ మండల కమిటీ సభ్యులు శివాని ట్యూషన్ అకాడమీ టీచర్ వనం విజయ్, శివానిలు ఇద్దరు అన్న చెల్లెలు గ్రామంలో విద్యార్థులకు ట్యూషన్ చెపుతూ విద్య పట్ల వారు చేస్తున్న కృషిని ఈ సందర్భంగా ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ కూరెళ్ళ నరసింహ చారి, గ్రంథాలయ నిర్వాహకులు తాటిపాముల స్వామి, విద్యార్థులు పాల్గొన్నారు.

బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు కృషిచేయాలి

- జిల్లా బాలల సంరక్షణాధికారి పి.సైదులు

నవతెలంగాణ-భువనగిరి



వెట్టిచాకిరి, బాలల అక్రమ రవాణా, బాలకార్మిక వ్యవస్థలను పూర్తిగా అరికట్టేందుకు ప్రతిఒక్కరూ కృషిచేయవలసిన అవసరం ఉన్నదని జిల్లా బాలల సంరక్షణాధికారి పి.సైదులు అన్నారు. ఆదివారం వెట్టిచాకిరి నిర్మూలన, బాలల అక్రమ రవాణా, బాలకార్మిక వ్యవస్థలకు వ్యతిరేకంగా ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఫౌండేషన్ ఫర్ సస్టేనబుల్ డెవలప్మెంట్ సంస్థ వారి ఆధ్వర్యంలో ప్రచార రథం భువనగిరికి చేరుకున్నది. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలోని జగదేవపూర్ చౌరస్తా వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో బాల కార్మిక వ్యవస్థను రూపుమాపేందుకు జిల్లా యంత్రాంగం కృషిచేస్తున్నదన్నారు. బాలల అక్రమ రవాణా అనేది కలచి వేస్తున్నదన్నారు. బాలలను అసాంఘిక కార్యకలాపాలకు వాడుతున్నారని ఇలాంటివి ఎవరి దృష్టికి వచ్చిన వెంటనే అధికారులకు, పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ప్రజల్లో చైతన్యం ద్వారా ఇలాంటి వ్యవస్థలను లేకుండా చేసేందుకు కృషి చేస్తున్న సంస్థను అభినందించారు. సార్ప్ సంస్థ అధ్యక్షురాలు బర్రె ప్రమీల, విజిలెన్స్ కమిటీ సభ్యులు సురుపంగ శివలింగం లు మాట్లాడుతూ బాలకార్మిక వ్యవస్థ, వెట్టిచాకిరి, బాలల అక్రమ రవాణా వ్యవస్థలు లేని సమాజం నిర్మాణం చేయాలని అన్నారు. ఇందుకోసం ప్రభుత్వ వ్యవస్థలతో పాటుగా సామాజిక సంస్థల పాత్ర అవసరమన్నారు. ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చేందుకుకు ఇలాంటి అవగాన కార్యక్రమాలు గ్రామగ్రామాన నిర్వహించాలన్నారు. ఫౌండేషన్ ఫర్ సస్టేనబుల్ డవలప్మెంట్ సంస్థ ప్రతినిధులు ,కళాకారుల బృందం సభ్యులు పాల్గొన్నారు.

ఆరోగ్యం కోసం సమయం కేటాయించాలి

- చావా ఫౌండేషన్ ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



నవతెలంగాణ-భువనగిరిరూరల్

ఉచిత మెగా వైద్య శిబిరం భువనగిరి పట్టణంలోని ఆర్కే హాస్పిటల్, చావా ఫౌండేషన్, స్థానిక సర్పంచ్ సాగర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 105 వ ఉచిత వైద్య శిబిరాన్ని స్థానిక శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమం నందు ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాలలో ఇటువంటి వైద్య శిబిరాలు నిర్వహించడం చాలా అవసరం అని ఏదైనా సరే ముగ్గగా ఉన్నప్పుడే తుంచి వేయాలి అన్నట్లు వ్యాధి పూర్తిగా ముదరక ముందే నిర్ధారణ చేసుకొని దానికి అవసరమాకు చికిత్స చేయించుకోవడం వలన ప్రజలకు సమయం , డబ్బు వృధా కాకుండా ఉంటుందని అన్నారు. ఈ వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగపరచుకోవాలని సమాజం కోసం ఎంతో సేవ చేస్తున్న డాక్టర్ రాజకుమార్ ని, వారి సతీమణి డాక్టర్ చావా ఆశ్లేష ని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభినందించారు. ఈ వైద్య శిబిరం నందు ఎంపీపీ చీర శ్రీశైలం, ఉప ఎంపీపీ నల్లబోలా ప్రసన్నా రెడ్డి , మాజీ సర్పంచ్ బీర్ల శంకర్ మాజీ ఉప సర్పంచ్ దుంబాల సురేఖ వెంకట్ రెడ్డి , గ్రామ పెద్దలు , ఆస్పత్రి సిబ్బంది హాజరయ్యారు.ఈ వైద్య శిబిరం నందు సుమారు 150 మందికి పైగా పరీక్షలు నిర్వహించి వారికి అవసరమగు మందులను ఉచితంగా పంపిణీ చేశారు.

నేచర్ టేల్స్‌ఎక్స్పో

నవతెలంగాణ-భువనగిరి



స్థానిక హ్యాపీ మెడోస్ ప్లే స్కూల్ విద్యానగర్‌లో నేచర్ టేల్స్ ఎక్స్పో (టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్స్ ఎక్స్పో) కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చైర్ పర్సన్ తీగల జయలక్ష్మి పాల్గొని ప్రోగ్రాంను దగ్గరుండి పాఠశాలలో చదువుతున్న పిల్లల తల్లిదండ్రులకు మరియు ఈ కార్యక్రమానికి హాజరైన అందరికీ క్లుప్తంగా వివరించారు. ఇలాంటి కార్యక్రమం విద్యాసంస్థలలోనే మొదటిసారిగా జరుపు కుంటున్నందుకు చాలా గర్వంగా ఉందన్నారు. ప్రకృతిలోని ప్రతి వస్తువు ఉపయోగకరమైనదని ప్రతి వస్తువు నుండి ఏదో కొంత నేర్చుకునే అవకాశం ఉందని తెలియజేసే ప్రక్రియ, విద్యార్థులకు ప్రకృతిలో లభ్యమయ్యే వస్తువులతో బోధనా పరికరాల ద్వారా విద్యను బోధించినట్లయితే సులువుగా అర్థం అవుతుందన్నారు. అటువంటి బోధన సామాగ్రిని ప్రకృతిలోని లభించే ప్రతి వస్తువు నుండి తయారు చేసుకోవచ్చని వివరించే ప్రయత్నమే నేచర్ టేల్స్ ఎక్స్పో . ఈ కార్యక్రమంలో విద్యార్థుల, ఉపాధ్యాయుల సహకారంతో దాదాపుగా 150కి పైగా టిఎల్ఎమ్స్ ప్రదర్శించడం జరిగింది. ఈ కార్యక్రమానికి మా పాఠశాల లోని ప్రిన్సిపల్స్ టీచర్స్ విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

వికలాంగులను ప్రభుత్వం ఆదుకోవాలి

- ఎన్‌పీఆర్డీ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సురపంగ ప్రకాష్, వనం ఉపేందర్

నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్



పేద వికలాంగులకు ఉపాధి కల్పించి, ఉచిత వైద్యం అందించి ప్రభుత్వం ఆదుకోవాలని ఎన్పీఆర్డీ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సురపంగా ప్రకాష్, వనం ఉపేందర్‌లు ప్రభుత్వాన్ని కోరారు. మండల పరిధిలోని పెద్ద కొండూరు గ్రామంలో సంజీవ శంకర్ (వికలాంగుడు భార్య) సంజీవ మమత మృతి చెందగా.. ఆదివారం మృతదేహానికి వారు పూలమాలేసి ప్రగాఢ సంతాపం తెలుపి మాట్లాడారు. సరైన వైద్యం అందక వికలాంగులు అనారోగ్యంతో జిల్లాలో అనేకమంది చనిపోతున్నారని అన్నారు. వికలాంగునికి ఏదో ఒకటి ఉపాధి కల్పించి బ్యాంకుల ద్వారా ఎలాంటి షరతులు లేకుండా 100శాతం సబ్సిడీతో 10 లక్షల రూపాయలు రుణం ఇవ్వాలన్నారు. ఈరోజు వికలాంగులు చదువుకొని ఉన్న వాళ్లకు ఉద్యోగం దొరకడం లేదు.ప్రైవేట్ లో ఉద్యోగాలు దొరకడం అందుకోసం వికలాంగుల నిరుద్యోగులకు బ్యాక్ లాక్ పోస్టులు వెంటనే భర్తీ చేయాలి. వెంటనే జిల్లా కలెక్టర్ గారికి జిల్లాలో ఉన్న 17 మండలాలకు సర్వే చేపించి వికలాంగుల కుటుంబాలను ఆదుకోవాలని ఎన్.పి.ఆర్.డి నుండి డిమాండ్ చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి బొల్లెపల్లి స్వామి జిల్లా మహిళా కన్వీనర్ కొత్త లలిత, కీసర వెంకటరెడ్డి, నిర్మలమ్మ పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందాలి

- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బూడిద భిక్షమయ్య గౌడ్



నవతెలంగాణ-ఆలేరుటౌన్

అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందాలని మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బూడిద భిక్షమయ్య గౌడ్ అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సర్క్యులర్ ప్రకారం కాకుండా, కేవలం 40 లక్షల మందికి ఉచిత విద్యుత్తు, 2 వందల యూనిట్లు, 500 రూపాయల కె గ్యాస్ అని ప్రకటించడానికి ఖండిస్తున్నామన్నారు. రాష్ట్రంలో తెల్ల రేషన్ కార్డులు ఒక కోటి 24 లక్షలు ఉన్నాయని, 90 లక్షల గ్యాస్ కనెక్షన్లు ఉన్నాయని, కేవలం 40 లక్షల ఇస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడంతో, సంక్షేమ పథకాల అమల్లో మోసం జరిగే అవకాశం ఉందని చెప్పారు. ముఖ్యమంత్రిగా కేసీఆర్ ప్రభుత్వం గతంలోని 25 వేల ఉద్యోగాలు ఇచ్చిందని, వాటి నియామక పత్రాలు నిరుద్యోగులకు అందజేస్తూ తానే ఉద్యోగాలు కల్పిస్తున్నానని చెప్పడం సిగ్గుచేటన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేష్టలు ప్రజలు గమనిస్తున్నారన్నారు. మార్పు తెస్తామని చెప్పి ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తుందన్నారు. రైతుబంధు కేవలం రెండు ఎకరాల వరకే ఇచ్చి ప్రభుత్వం చేతులు దులుపుకుందని గుర్తు చేశారు. 2 యూనిట్ల ఉచిత విద్యుత్తు, గ్యాస్ పై సబ్సిడీ అదేవిధంగా ఇస్తే ప్రజలు ఊరుకోరని తస్మాత్ జాగ్రత్త అని హెచ్చరించారు. గ్రామాలలో బీఆర్ఎస్ కార్యకర్తలు ప్రజలతో మమేకమై, ప్రతి ఇంటికి వెళ్లి కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలు ఎండగట్టాలని చెప్పారు. ప్రజలకు ప్రభుత్వ పథకాల అందేలా చూడాలని సూచించారు.



సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-యాదగిరిగుట్ట రూరల్

ఆదివారం యాదగిరిగుట్ట మండలం కుమ్మరిగూడెం, సీసీరోడ్డు పనులను బీర్ల ఐలయ్య కొబ్బరి కాయలు కొట్టి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ గ్రామాలలో మౌలిక వసతులను మెరుగుపరిచేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. మంచినీటి వసతి, వీధిలైట్లు, సిసి రోడ్లు పూర్తిస్థాయిలో ప్రతి ఇంటికి అందేలా చూస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చీర శ్రీశైలం, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు కానుక బాలరాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

నవతెలంగాణ-మద్దిరాల



మండలంలోని గోరంట్ల గ్రామంలో జెడ్పిహెచ్ఎస్ హైస్కూల్‌లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం 2006- 2007 బ్యాచ్ పదవ తరగతి విద్యార్థులు ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం లో పాల్గొన్నారు సమావేశానికి అధ్యక్షులుగా స్థానిక హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు చిలుక శ్రీనివాస్ వహించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు తమ గత స్మృతులను ఒకరికొకరు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బాబురావు, వీరారెడ్డి, వెంకటయ్య శ్రీహరి, శ్రీనివాస్, మరియు జ్ఞానేశ్వరి మేడం విద్యార్థులు నిమ్మల కోటి యాకన్న, బయ్య లింగన్న, ముత్తినేని రాము, మరికటి లింగయ్య, తాళ్లపల్లి నారాయణ, రేపు రాణి , ఝాన్సీ, కొలిపాక అనిత, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

జేకేఏ షోటోకాన్ నల్లగొండ జిల్లా కమిటీ ఎన్నిక

- అధ్యక్ష, కార్యదర్శిగా కల్లూరి నగేష్, సోములు

నవతెలంగాణ-నల్లగొండ టౌన్



జెకెఎ షోటోకాన్ నల్లగొండ జిల్లా కమిటీ ఎన్నిక ఆదివారం జిల్లాకేంద్రంలోని ఎంవీఎన్ భవన్‌లో జెకెఎ షోటోకాన్ కరాటే అసోసియేషన్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా నూతనంగా కమిటీని ఎన్నుకున్నారు. అసోసియేషన్ చైర్మన్‌గా నర్సిరెడ్డి, అధ్యక్షులుగా కల్లూరి నగేష్, ప్రధానకార్యదర్శిగా అంతటి సొమ్ములు, కోశాధికారిగా ఉంగరాల శ్రీధర్, ఉపాధ్యక్షులుగా వంశీయాదవ్, నిఖిల్, శ్రీను, విజయ్, సహాయకార్యదర్శులుగా మధు, విష్ణు, ఐలయ్య లోకేష్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.



- నిబంధనలు పాటించని కాంట్రాక్టర్
- ఇష్టానుసారంగా డ్రయినేజీ పనులు
- న్యాయం చేయాలంటున్న వ్యాపారస్తులు

పొంతన లేకుండా రోడ్డు విస్తరణ పనులు

నవతెలంగాణ-మిర్యాలగూడ

కోదాడ జడ్చర్ల నేషనల్ హైవే రోడ్డు విస్తరణ పనులు ఇష్టానుసారంగా చేస్తున్నారు. గత పది సంవత్సరాల క్రితం గత యూపీఏ ప్రభుత్వంలో కోదాడ నుండి జడ్చర్ల వరకు రోడ్డు విస్తరణ పనులకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దీనికి గాను 3000 కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేశారు. అట్టి పనులను 2014 కు ముందు ప్రారంభించారు. ఈ పనులను ఆరు ప్యాకేజీలకు విభజించి విస్తరణ పనులు చేపట్టారు. ప్రతి 40 కిలోమీటర్లకు ఒక ప్యాకేజీ కింద విభజించారు. జడ్చర్ల నుండి కల్వకుర్తి, కల్వకుర్తి నుండి దేవరకొండ, దేవరకొండ నుండి హాలియా, హాలియా నుండి మిర్యాలగూడ, మిర్యాలగూడ నుండి హుజూర్నగర్, హుజూర్నగర్ నుండి కోదాడ వరకు పనులు చేపట్టాలని నిర్ణయించి విస్తరణ చేపట్టారు. ప్రస్తుతం మెటీరియల్ ధరలు పెరగడంతో పాటు జీఎస్టీ కూడా అమలు కావడంతో ఈ విస్తరణ పనుల వ్యయం పెరిగిపోయింది. ప్రధాన పట్టణాల్లో బైపాస్ రోడ్డు తీయకుండా పట్టణ కేంద్రాల నుండే విస్తరణ పనులు చేపట్టారు. అన్నీ పట్టణ కేంద్రాలలో రోడ్డు మధ్యలో వరకు 50 ఫీట్ల వరకు రోడ్డు విస్తరణ చేశారు. పట్టణం నుండి హైవే రోడ్డు వెళ్లడంతో ట్రాఫిక్ సమస్య నివారించేందుకు విస్తరణ పనులు చేపట్టారు. మిర్యాలగూడ పట్టణంలో ఆర్ అండ్ బి రోడ్డులో గతంలో ఆక్రమించుకొని వ్యాపార సముదాయాలను నిర్మించుకున్నారు. పది సంవత్సరాల క్రితం పట్టణంలో రోడ్డు విస్తరణ పనులు చేపట్టేందుకు మార్కింగ్ వేశారు. అప్పట్లో దుకాణదారులు కోర్టుకు వెళ్లడంతో పనులు కొంత కాలం నిలిచిపోయాయి. కోర్టు నుంచి క్లియరెన్స్ రావడంతో మిర్యాలగూడ పట్టణంలో పనులు ప్రారంభించారు. ప్రస్తుతం పట్టణంలో రోడ్డుకు ఇరువైపులా 47 ఫీట్ల తర్వాత డ్రైనేజీ ఏర్పాటు చేస్తున్నారు ఆ తర్వాత మూడు ఫీట్లు రోడ్డుకు వదిలేస్తున్నారు దీంతో మొత్తంగా 50 ఫీట్లు అవుతుంది. ప్రస్తుతం ఈ పనులు పట్టణంలో పొంతన లేకుండా చేస్తున్నారని దుకాణదారులు ఆరోపిస్తున్నారు.

ఇష్టానుసారంగా రోడ్డు విస్తరణ పనులు..

పట్టణంలోని రాంనగర్ బంధం నుంచి మొదలుకొని ఈదులగూడెం చౌరస్తా, ఆర్డీవో ఆఫీస్, రాజీవ్ చౌక్ మీదుగా సాగర్ రోడ్డు, హనుమాన్ పేట ఫ్లవర్ రైల్వే ట్రాక్ వరకు రోడ్డు చేపట్టారు. రోడ్డుకు మధ్యలో ఉన్న డివైడర్‌కు ఇరువైపులా 50 ఫీట్ల రోడ్లు విస్తరణ చేయనున్నారు. రైల్వే ట్రాక్ నుండి ఆర్టీసీ బస్టాండ్ వరకు రోడ్డు కొంత విశాలంగా ఉన్నప్పటికీ బస్టాండ్ నుండి రాజీవ్ చౌక్ వరకు రోడ్డు ఇరుకుగా ఉంది. ట్రాఫిక్ సమస్య నివారించేందుకు రోడ్డు విస్తరణ పనులు చేపట్టగా గతంలోనే మార్కింగ్ వేశారు. దీంతో బస్టాండ్ నుండి రాజీవ్ కొరకు రోడ్డుకు ఇరువైపులా ఒక షట్టర్ మందం తొలగిపోయినున్నాయి. ఇప్పటికే అధికారులు షట్టర్లను, అక్రమాలను తొలగించేందుకు చర్యలు చేపట్టారు. రైల్వే ట్రాక్ నుండి బస్టాండ్ వరకు అక్రమాలను తొలగించినప్పటికీ కొన్నిచోట 42 ఫీట్లు మరికొన్ని చోట్ల 40, కొన్నిచోట్ల 50 ఫీట్లు రోడ్డు వెడల్పు చేశారని వ్యాపారస్తులు ఆరోపిస్తున్నారు. తమ వద్ద 50 ఫీట్లు తీసి షేటర్లు లేకుండా చేస్తున్నారని, ఈ విషయంపై కొందరు వ్యాపారస్తులు ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి వద్ద తమ గోడును వెల్లబోసుకున్నట్లు సమాచారం. దీంతో సంబంధిత అధికారులను పిలిపించి వివరాలను సేకరించి నిబంధనల ప్రకారం ప్రకారం పనులు చేపట్టాలని సూచించినట్లు సమాచారం. పొట్టి శ్రీరాములు బొమ్మ నుండి రాజీవ్ చౌక్ వరకు ఒక షట్టర్ మందం తొలగిపోతుండడంతో వ్యాపారస్తులు ఆందోళన చెందుతున్నారు. ఎన్నో ఏళ్లుగా వ్యాపారం చేసుకుంటూ కుటుంబాలను పోషించుకుంటున్నామని ఇప్పుడు రోడ్డు విస్తరణ పేరిట షాపులను తొలగిస్తే తమ జీవనోపాధి పోతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విస్తరణ పనులు పొంతన లేకుండా చేయడం వల్ల తమకు నష్టం జరుగుతుందని తమ ప్రాంతంలో కూడా 40 నుంచి 45 ఫీట్ల వరకే రోడ్డు విస్తరణ చేపట్టి తమ షటర్లు తొలగిపోకుండా చూసి తమను ఆదుకోవాలని కోరుతున్నారు.

పగిలిపోతున్న పైప్‌లైన్లు.. పనులపై కలెక్టర్‌కు ఫిర్యాదు

పట్టణంలో రోడ్డు విస్తరణ పనులు చేస్తుండగా రోడ్డు మధ్యలో నుండి 13 మీటర్లలో డ్రైనేజీ నిర్మిస్తున్నారు. రైల్వేట్రాక్ నుండి రాజచౌక్ వరకు సుమారు మూడు కిలోమీటర్ల వరకు ఈ డ్రైనేజీ నిర్మిస్తున్నారు. దీనికి గాను రోడ్డుకి ఇరువైపులా డ్రైనేజీ నిర్మించేందుకు 34 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేశారు. ఈ డ్రైనేజీ 8 ఫీట్ల లోతు తవ్వి కింద బెడ్ వేసి 1.75 మీటర్ల వెడల్పుతో ఇరువైపుల సీసీ వాల్ నిర్మించి స్లాబు వేయాలి. ఆపై డ్రైనేజీ నిర్వహణ ఐదు సంవత్సరాలలో పాటు కాంటాక్ట్ రే నిర్వహించాలి. డ్రైనేజ్ కోసం రోడ్డును తొలిచినప్పుడు పైప్ లైన్లు కరెంటు స్తంభాలు అడ్డు వస్తున్నాయి వాటిని మున్సిపల్ అధికారులు ముందస్తుగానే తొలగించాల్సినప్పటికీ మున్సిపల్ పాలకవర్గం పట్టించుకోవడంతో గుత్తదారుడే వాటిని తొలగిస్తున్నారు. పనులు జరిగేటప్పుడు మంచినీళ్ల పైపులు పగిలిపోవడం, కేబుల్ వైర్లు తెగిపోవడం, కరెంటు స్థానాలు విరిగిపోవడం జరుగుతున్నాయి. దీంతో ఈ విషయంపై మున్సిపల్ చైర్మన్ తిరునగర్ భార్గవ్ ఇటీవల కలెక్టర్కు ఫిర్యాదు చేశారు. పైప్ లైన్లు కరెంట్ స్తంభాల కోసం రెండు మీటర్లు వదిలేసి డ్రైనేజీ నిర్మిస్తున్నారు. డ్రైనేజీ పనులు జూలై 12వ తేదీ వరకు పూర్తి చేయాలని గడువు విధించారు.

నిబంధనల ప్రకారం పనులు పూర్తి చేయాలి: ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

నిబంధన ప్రకారం రోడ్డు విస్తరణ పనులను పూర్తి చేయాలని, ప్రధానంగా ట్రాఫిక్ సమస్య నివారించేందుకు ఈ విస్తరణ పనులు కొనసాగుతున్నాయని కొన్నిచోట్ల ఒక పద్ధతిలో మరికొన్ని చోట్ల వేరే పద్ధతిలో విస్తరణ పనులు చేయడం సరికాదని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. అన్ని చోట్ల ఒకే పద్ధతిన విస్తరణ పనులు చేపట్టాలని, పనులు నాణ్యతతో పూర్తి చేయాలన్నారు. ఈ పనుల్లో ఎలాంటి అవినీతి లేకుండా చూడాలని, విస్తరణ పనులు పొంతన లేకుండా చేస్తున్నారని ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని వ్యాపారస్తుల నుంచి తమకు ఫిర్యాదులు అందుతున్నాయని ఈ విషయంపై సోషల్ మీడియాలో తమపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రజల సమస్యను పరిష్కరించేందుకుగాను ప్రధానంగా ట్రాఫిక్ సమస్య నివారించేందుకు నిబంధనలను కచ్చితంగా పాటించాలని అధికారులకు సూచించినట్టు తెలిపారు.

నిబంధనల ప్రకారమే పనులు చేస్తున్నాం: సుధాకర్ రెడ్డి ఏఈ

రోడ్డు విస్తరణ పనులు నిబంధనల ప్రకారమే చేస్తున్నాం. పనుల్లో రాజకీయ జోక్యం లేదు. నాణ్యతగా పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటున్నాం. రోడ్డుపై ఉన్న అక్రమాలను తొలగిస్తున్నాం. గైడ్లైన్స్ ప్రకారం రోడ్డు ఎంతవరకు వస్తే అంతవరకు రోడ్డు నిర్మించేందుకు చర్యలు తీసుకుంటున్నాం. ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌వద్ద కొంత ల్యాండ్ ఆక్యువేషన్ సమస్య ఉంది. కొంత మేరకు కుదిస్తున్నాం. మిగిలినచోట షట్టర్‌లను కూడా తొలగిస్తున్నాం. గడువులోగా పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటున్నాం.



ఉద్యోగుల పెండింగ్ డీఏలు విడుదల చేయాలి

- టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సీహెచ్.రాములు

నవతెలంగాణ-సూర్యాపేట

ఉద్యోగ ఉపాధ్యాయుల పెండింగ్ డీఏలను వెంటనే విడుదల చేయాలని టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సీహెచ్ రాములు డిమాండ్ చేశారు.ఆదివారం స్థానిక టీఎస్‌యూటీఎఫ్ కార్యాలయంలో నిర్వహించిన జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశంలో ఆయన మాట్లాడారు.పెండింగ్‌లో ఉన్న మూడు విడతల కరువుభత్యాన్ని వెంటనే విడుదల చేయాలని పేర్కొన్నారు. పాఠశాలల పారిశుద్ధ్య నిర్వహణకు స్వచ్ఛ కార్మికులను నియమించాలన్నారు.ఉపాధ్యాయుల పదోన్నతులు చేపట్టాలని పేర్కొన్నారు. కేజీబీవీ ఉపాధ్యాయుల క్రమబద్ధీకరణ చేపట్టాలన్నారు. దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న సరెండర్ లీవు జీపీఎఫ్ లోన్లు పార్ట్ ఫైనల్స్ జీతాల బకాయిల బిల్లులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు సోమయ్య ,ప్రధాన కార్యదర్శి ఎస్.అనిల్‌కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు పి. శ్రీనివాస్‌రెడ్డి, కె.అరుణ, భారతి, జిల్లా కోశాధికారి జి.వెంకటయ్య జిల్లా కార్యదర్శి సీహెచ్.వీరారెడ్డి, ఎం.వెంకన్న,బీ పాపిరెడ్డి, నాగేశ్వరరావు, బి.ఆడం, ఎన్.సాంబయ్య పాల్గొన్నారు.

స్వచ్ఛమైన నీరు ఆరోగ్యానికి రక్ష

- మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ శ్రీనివాస్

నవతెలంగాణ-సూర్యాపేట



స్వచ్ఛమైన నీరు ఆరోగ్యానికి రక్ష అని మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ శ్రీనివాస్ అన్నారు.శ్రీశ్రీశ్రీ బాబా హరదేవ్ సింగ్‌జీ మహారాజ్ వారి పుట్టినరోజు సందర్భంగా సంత్ సేవాలాల్ నిరంకార్ సంస్థవారి ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక సద్దలచెరువు వద్ద ఏర్పాటుచేసిన కార్యక్రమంలో హానికరమైన ప్లాస్టిక్ చెత్తను ఆమె తీసిన అనంతరం మాట్లాడారు. పురపాలక సంఘం ఆధ్వర్యంలో పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడం కోసం పారిశుధ్య కార్మికులు ఎంతో కృషి చేస్తూన్నారని కొనియాడారు. అదేవిధంగా సంత్ సేవాలాల్ నిరంకారి వారు ఆదర్శంగా తీసుకుని కృషి చేస్తున్న సంస్థ వారికి అభినందనలు తెలిపారు. శాసనసభ్యులు గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి సంత్ సేవల నిరంకారి సంస్థ వారికి అండగా నిలిచారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో 17వ వార్డు కౌన్సిలర్ చింతలపాటి భరత్ మాహాజాన్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ శివప్రసాద్, హెల్త్ అసిస్టెంట్ సురేష్, జవాన్లు ప్రసాద్,శ్రీనివాస్, సంత్‌సేవాలాల్ సభ్యురాలు సరళ, సేవలు కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ స్టడీ సర్కిల్‌లో గ్రూప్-1 శిక్షణ

నవతెలంగాణ-భువనగిరిరూరల్

రాష్ట్రంలోని 12 జిల్లా కేంద్రాలలో షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న స్టడీ సర్కిల్స్‌లో గ్రూప్-వన్ మరియు ప్రభుత్వంచే భర్తీ చేయబడే ఇతర ఉద్యోగాల పోటీపరీక్షల శిక్షణ కొరకు నోటిఫికేషన్ ఫిబ్రవరి 23వ తేదీన రాష్ట్ర షెడ్యూల్డ్ కులముల స్టడీ సర్కిల్ రాష్ట్ర డైరెక్టర్ సి శ్రీధర్ నోటిఫికేషన్ జారీ చేశారని, నల్గొండ, యాదాద్రి- భువనగిరికి జిల్లాలకు చెందిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలి అని నల్గొండ జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారి శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఒక్కొక్క స్టడీ సర్కిల్ నందు 100 మందికి రెసిడెన్షియల్ కోచింగ్ ఇవ్వబడుతుందని, ఎస్సీలకు 75 శాతం, ఎస్టీలకు 10 శాతం, బీసీలకు 15 శాతం సీట్లు ఉంటాయని, మొత్తంగా 33శాతం సీట్లు మహిళలకు, 5 శాతం సీట్లు వికలాంగులకు రిజర్వ్ చేయబడ్డాయని, భోజనం, వసతి, ఉత్తమ ఫ్యాకల్టీతో శిక్షణ, స్టడీ మెటీరియల్స్, డిజిటల్ క్లాసులు, రెఫరెన్సుకై వందలాది పుస్తకాలు, నిరంతర మూల్యాంకనకై వారాంతపు పరీక్షలు మొదలగునవి కలిగిన ఈ శిక్షణ ఐదు నెలలపాటు కొనసాగుతుందనారు. ఈ స్టడీసర్కిల్లలో ప్రవేశానికై ఎంపిక, పోటీ పరీక్ష ద్వారా నిర్వహించబడుతుంది. అట్టి పరీక్షకై నేటి నుంచి అనగా ఫిబ్రవరి 23, 2024 నుండి, స్టడీ సర్కిల్ వెబ్సైట్ http://tsstudycircle.co.in నందు దరఖాస్తు మార్చి 6లోపు దరఖాస్తు చేసుకోవాలని, ఏడవ తేదీన హాల్ టికెట్స్ డౌన్లోడ్ చేసుకొని, మార్చి 10వ తేదీన ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం ఒకటి గంటల వరకు స్టడీ సర్కిల్లో పరీక్ష రాయాల్సి ఉంటుందన్నారు. ఉత్తీర్ణత సాధించిన వారిని మెరిట్ ఆధారంగా మార్చి 18 నుంచి శిక్షణ ప్రారంభమై ఆగస్టు 17వ తేదీన ముగుస్తుందని తెలిపారు. ఎంపికైన వారి వివరాలు స్టడీ సర్కిల్ లోనూ, ఆయా జిల్లాల జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి కార్యాలయంలోనూ, సహాయ సాంఘిక సంక్షేమ అధికారి కార్యాలయంలోనూ నోటీసు బోర్డుపై ఉంచబడతాయని, యస్.సి., యస్.టి., బి.సి (మైనారిటీలతో సహా) కులాలకు చెందిన, నలభై నాలుగేళ్ళలోపు వయసు కలిగిన, డిగ్రీ పరీక్ష ఉత్తీర్ణులైన, సంవత్సరానికి మూడులక్షల లోపు కుటుంబ ఆదాయం కలిగిన అభ్యర్థులు ఈ ప్రవేశపరీక్షకై దరఖాస్తు చేసుకునేందుకు అర్హులని చెప్పారు. అర్హులైన, ఆసక్తి కలిగిన అభ్యర్థులందరూ కులం సర్టిఫికెట్, ఒక సంవత్సరం నిండనటువంటి ఆదాయం సర్టిఫికెట్, డిగ్రీ సర్టిఫికెట్, వయసును తెలిపే పదో తరగతి సర్టిఫికెట్, ఆధార్ కార్డు, పాస్‌పోర్ట్ సైజు ఫోటోగ్రాఫ్, అంగవైకల్యం సర్టిఫికెట్ (వర్తించేవారికి మాత్రమే) లను సిద్ధం చేసుకుని స్టడీ సర్కిల్ %jn%yîuÉÒà{Ù http://.tsscstudycircle.co.in నందు అప్లై చేసుకోవాల్సిందిగా నల్గొండ జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి శ్రీనివాస్ తెలియజేశారు. పూర్తి వివరాల కొరకు 8465035932, 9603167257, 9010895239ఫోన్ నెంబర్లను సంప్రదించాలని సూచించారు.



పొలాలు ఎండిపోయిన రైతులను ఆదుకోవాలి

నవతెలంగాణ-చిట్యాలటౌన్

భూగర్భ జలాలు అడుగంటి వరి పంట పొలాలు ఎండిపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.చిట్యాల మున్సిపాలిటీపరిధిలోని శివనేనిగూడెం గ్రామంలో ఆదివారం సీపీఐ(ఎం), రైతు సంఘాల ఆధ్వర్యంలో ఎండిపోయి పశువులను మేపుతున్న వరి పొలాలను వారు పరిశీలించి మాట్లాడారు.సరైన వర్షాలు లేక, బోరు బావులు ఎండి, పెట్టిన పెట్టుబడులు రాక, రైతులు అప్పుల బాధలు భరించలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.ఈ సందర్భంగా కుకుడాల ఎట్టారెడ్డి, చొప్పరి మల్లయ్య, శేఖర్‌రెడ్డి పొలాలను పరిశీలించి రైతులతో మాట్లాడారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ఐతరాజు నర్సింహా, మండల నాయకులు బొబ్బలి సుధాకర్‌రెడ్డి,సీపీఐ(ఎం)మండల నాయకులు శీలా రాజయ్య, రైతుసంఘం నాయకులు గుండాల యాదయ్య, బొబ్బిలి వెంకట్‌రెడ్డి, పోతులూరి, గోకుల సత్తిరెడ్డి, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల పక్షాన పోరాడే నేతకు అరుదైన గౌరవం

- ప్రెస్ అకాడమీ చైర్మెన్ శ్రీనివాసరెడ్డికి అభినందనలు

కోదాడరూరల్: జర్నలిస్టుల సమస్యలు తెలిసిన వ్యక్తి, తెలంగాణ మీడియా అకాడమీ చైర్మెన్‌గా కె.శ్రీనివాస్‌రెడ్డిని నియమించేందుకు ప్రభుత్వం తీసుకున్న సరైన నిర్ణయనో"యూడబ్ల్యూజే హెచ్ 143 జిల్లా ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు కారింగుల అంజన్నగౌడ్, నియోజకవర్గ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు పడిశాల రఘు, టీడబ్ల్యూజే 143 నియోజకవర్గ యూనియన్ అధ్యక్షులు వంగవీటి శ్రీనివాసరావు, నియోజకవర్గ ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు పిడమర్తి గాంధీ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. శ్రీనివాస్‌రెడ్డి జర్నలిస్టుల సమస్యలపై పూర్తి అవగాహన కలిగిన వ్యక్తి అన్నారు.విశాలాంధ్ర పత్రికకు సంపాదకులుగా పనిచేస్తారని, ప్రస్తుతం ప్రజాపక్షం పత్రిక ఎడిటర్‌గా సేవలు అందిస్తున్నారని తెలిపారు.నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేయాలని కోరారు. జర్నలిస్టుల చిరకాల కల అయిన ఇండ్ల స్థలాల పంపకం ప్రక్రియను త్వరితగతిన చేపట్టాలని కోరారు. శ్రీనివాస్‌రెడ్డి నాయకత్వంలో జర్నలిస్టుల సమస్యలన్ని పరిష్కారమవుతాయన్నారు.

అడుగంటిన భూగర్భ జలాలు

- పొట్ట దశలో ఎండుతున్న వరిచేలు
- పశువులకు మేతగా మారుతున్న వైనం



నవతెలంగాణ-తిరుమలగిరిసాగర్

నాగార్జున సాగర్ ప్రాజెక్టులో సరిపడ నీళ్ళు లేనందున ఈ సంవత్సరం వేసవి పంటకు ప్రభుత్వం క్రాఫ్ హాలీడే ప్రకటించిన విషయం తెలిసిందే, వర్షాభావం కారణంగా, చెరువులలో, వాగులలో సరిపడ నీళ్ళు లేనందున రైతులు బోర్లు, బావులు ఆధారం చెసుకొని వరి సాగుచేశారు. చెరువులు, వాగులు ఎండి పోవడంతో బోర్లు, బావులలో నీటి శాతం ఒక్కసారిగా తగ్గిపోయింది ఫలితంగా పొట్టదశలో ఉన్న వరి పైర్లు నీరందక ఎండిపోతున్నాయి. మండలంలోని తిరుమలగిరి, కొంపల్లి, చిల్లాపురం, రాజవరం నేతాపురం గ్రామాల్లో వందల ఎకరాలలో వరి వేసవి రాకముందే పొట్ట దశకు వచ్చి ఎండతుండడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. కొంతమంది రైతులు ఎండుతున్న పంటపొలాలను పశువులకు వదిలేశారు. రైతుల ఆందోళనను ప్రభుత్వం దృష్టిలో పెట్టుకొని ఎండతున్న చెరువులను సాగర్నీటితో నింపాలని రైతులు కోరుతున్నారు.

ఆయకట్టు రైతులను ఆదుకోవాలి: రైతు బాసిరెడ్డి వెంకట్ రెడ్డి



ఎండి పోతున్న చెరువు ఆయకట్టు పంటపొలాలకు సకాలంలో సాగర్ నీటితో చెరువులను నింపి రైతులను ఆదుకోవాలని నేతాపురం రైతు బాసిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. నాగార్జునసాగర్ ఎడమ కాలువ మొదటి మేజర్ పరిధిలోని రైతుల పంటపొలాలు పొట్ట దశలో ఉన్నాయని, ఇప్పటికే భూగర్భ జలాలు అడుగంటి బోర్లు పోయక కొన్ని వరి పొలాలు ఎండిపోతున్నాయని అన్నారు. సాగర్ ఎడమ కాలువకు నీరు విడుదల చేయకపోతే మిగిలిన పొలాలు కూడా చేతికి వచ్చే పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

సాగర్ జలాలతో చెరువులు నింపాలి: రైతు పోలెపల్లి అంజనేయులు



సాగర్ ఎడమ కాలువకు నీటిని విడుదల చేసి గ్రామాల్లో తాగునీటి ఇబ్బందులు లేకుండా చెరువులను నింపాలని రాజవరం రైతు పోలెపల్లి అంజనేయులు అన్నారు. వేసవి కాలం రాకముందే గ్రామాల్లో మంచినీటి ఎద్దడి మొదలైందని చెప్పారు. ఈ ఏడాది తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొనడంతో బోరు బావుల్లో భూగర్భజలాలు ఇంకిపోయి అడుగంటి పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.



కల్యాణం కమనీయం

నవతెలంగాణ-అర్వపల్లి

ప్రతి ఏటా మాగశుద్ధ పౌర్ణమి నాడు నిర్వహించే శ్రీ యోగానంద లక్ష్మీ నరసింహస్వామి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని శనివారం రాత్రి స్వామివారి కల్యాణోత్సవం కన్నుల పండుగ భక్తులను నడుమ ఆనంద ఉత్సవాలతో నిర్వహించారు. కల్యాణోత్సవం సందర్భంగా స్వామి అమ్మవాళ్లను ఆలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించి అనంతరం భక్తుల నడుమ స్వామి అమ్మవార్లను పల్లకిలో సింహద్వారం వరకు మూసుకుంటూ వెళ్లారు. సాంప్రదాయం ప్రకారం స్వామి అమ్మ వాళ్లకు వేదమంత్రాలు నడుమ ఎదుర్కోలు కార్యక్రమాన్ని మైల హారతులతో నిర్వహించారు.ఎమ్మెల్యే మందుల సామేలు, మాజీ మంత్రివర్యులు రాంరెడ్డి దామోదర్‌రెడ్డి భక్తులు కోలాటాల నడుమ పట్టువస్త్రాలను తలంబ్రాలను కల్యాణం వరకు తీసుకువచ్చారు. అనంతరం వారు ఆలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించారు.స్వామివారి కల్యాణోత్సవాన్ని వేదమంత్రాలు సంప్రదాయం ప్రకారం శనివారం రాత్రి చేశారు.ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు ధరూరు యోగానందచార్యులు జిల్లా మహిళా అధ్యక్షురాలు అనురాధ అభిషేక్‌రెడ్డి,ఆలయ ఉత్సవ కమిటీ చైర్మెన్ అనిరెడ్డి రాజేందర్‌రెడ్డి,నర్సింగ శ్రీనివాస్‌గౌడ్ ,కాంగ్రెస్ మండల అధ్యక్షులు మోరపాక సత్యం, సిగనజీర్‌గౌడ్,బైరబోయినసైదులు, బైరబోయినమహారాజు, రత్నం, లక్ష్మాజీ,కొరపెడత అవిలయ్య, ఇందుర్తి వెంకటరెడ్డి, ఆలయ ఏఈఓ. శ్రీనివాస్‌రెడ్డి,ఆలయ అర్చకులు రాంబాబు, పవనాచార్యులు మదనాచార్యులు పాల్గొన్నారు.

5
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
సోమవారం ఫిబ్రవరి 26, 2024 www.navatelangana.com

శివాలయం చైర్మెన్‌కు సన్మానం

నవతెలంగాణ-కేతపల్లి



కేతపల్లి మండలంలోని ఇనుపాముల గ్రామంలోని శ్రీ పచ్చల పార్వతి సోమేశ్వర స్వామి శివాలయంకు నూతనంగా ఎన్నికైన చైర్మెన్ తిరుగుడు జితేందర్‌యాదవ్‌ను ఆదివారం కేతేపల్లి అఖిల భారత యాదవ మహాసభ తరపున ఘనంగా సన్మానించారు. సన్మానించిన వారి లో కేతపల్లి అఖిల భారత యాదవ మహాసభ మండల అధ్యక్షుడు వీరబోయిన గురుస్వామి యాదవ్, యాదవ సంఘం రాష్ట్ర ఉప అధ్యక్షులు జటంగి వెంకట నర్సయ్య యాదవ్ ,తిరుగుడు రవి యాదవ్, సూర్యాపేట జిల్లా విద్యావంతుల వేదిక అధ్యక్షులు జటంగి వీరస్వామి యాదవ్, మాజీ యాదవ సంఘం అధ్యక్షులు బయ్య ముత్తయ్య యాదవ్, జటంగి సైదులు యాదవ్, బోల్క వెంకన్న యాదవ్ ఉన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

భువనగిరి:2024-25 విద్యా సంవత్సరానికి గాను హైదరాబాద్ పబ్లిక్ స్కూల్,(రామంతాపూర్) నందు యస్‌సి విద్యార్థిని విద్యార్థులకు (1)వ తరగతి (డే స్కాలర్)లో ప్రవేశానికి యాదాద్రి భువనగిరి జిల్లాకు (1) సీటు కేటాయించినట్లు అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి ఎం. జయపాల్ రెడ్డి ఆదివారం ఒక ప్రకటన లో తెలిపారు. దరఖాస్తులు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి కార్యాలయంలో ఈ నెల 27 నుంచి 12 మార్చి 2024 వరకు సమర్పించాలని కోరారు. అభ్యర్థులు జిల్లాకు చెందిన వారై తేది. 01-06-2017 తర్వాత 31-05-2018కి ముందు జన్మించిన వారై ఉండాలని సూచించారు. జనన ధ్రువీకరణ పత్రం, కుల, వార్షిక ఆదాయం ధ్రువీకరణ పత్రం మీ సేవా నుండి జారీ చేసినదై సమర్పించాలన్నారు. లాటరీ పద్ధతి లో ఎంపిక విధానం ద్వారా 15 మార్చ్ 2024 న జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. వివరాలకు మరియు ధరఖాస్తు ఫారాలకు జిల్లా యెస్.సి అభివృద్ధి శాఖ కార్యాలయం, రెండవ అంతస్తు, రూమ్ నెంబర్ యస్. (17) కలెక్టరేట్ కాంప్లెక్స్ నందు సంప్రదించాలని కోరారు.



మెగా జాబ్ మేళాకు సర్వం సిద్ధం

నార్కట్‌పల్లి:మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయంలో కోమటిరెడ్డి ప్రతీక్ రెడ్డి ఫౌండేషన్ ద్వారాప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సోమవారం జరగనున్న మెగా జాబ్ మేళాకు శరవేగంగా అధికారులు సిద్ధం చేస్తున్నారు. సుమారు 100కు పైగా ఫార్మా ఐటీ ఇతర రంగాల నుండి వివిధ కంపెనీలు నేడు మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం వేదికగా ఎంపికలు చేపట్టనున్నాయి. పదివేలకు పైగా ఉద్యోగార్థులు హాజరు కానున్న దృష్ట్యా అదే స్థాయిలో సదుపాయాలను సిద్ధం చేస్తున్నారు.. ప్రభుత్వం అధికారికంగా టాస్క్, కోమటిరెడ్డి ప్రతీక్ రెడ్డి ఫౌండేషన్, తెలంగాణ ఫెసిలిటీ మేనేజ్మెంట్ కౌన్సిల్ సంయుక్తంగా నిర్వహిస్తున్న ప్రతిష్టాత్మకమైన కార్యక్రమాన్ని సకల సౌకర్యాలతో విజయవంతం చేయడానికి మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం సిబ్బంది , వివిధ ప్రభుత్వ శాఖల ఉద్యోగులు శ్రమిస్తున్నారు. ఎంపికలకు హాజరు కాబోవు విద్యార్థులు ఒరిజినల్ సర్టిఫికెట్స్ తో పాటు, బయోడేటాలతో హాజరు కావలసి ఉంది. రెండు మూడు ఇంటర్వ్యూలకు హాజరు కాదల్చిన విద్యార్థులు ఆదనంగా బయోడేటాలతో హాజరు కావలసిందిగా టాస్క్ ప్రతినిధులు తెలిపారు. ఉద్యోగమేలకు అధిక సంఖ్యలో విద్యార్థులు వారి తల్లిదండ్రులు హాజరు కానున్న దృష్ట్యా విశ్వవిద్యాలయంలోని వివిధ ఎన్ఎస్ఎస్ యూనిట్ల వాలంటీర్లకు ప్రత్యేకమైన శిక్షణను సైతం అందించారు. ప్రతిష్టాత్మకంగా విశ్వవిద్యాలయ వేదికగా జరగనున్న ఎంపికల ప్రక్రియను రిజిస్ట్రార్ ఆచార్య అలువాల రవి విశ్వవిద్యాలయ అధికారులతో పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కె అరుణ ప్రియ, డా ప్రేమ్ సాగర్, శ్రీ హరీష్ కుమార్, డా మద్దిలేటి, డా దోమల రమేష్, డా వై ప్రశాంతి, ఇంజనీర్ శ్రీమతి శైలజ, డా మురళి, డా శ్రీనివాసరెడ్డి, హరి ఇతర అధికారులు పాల్గొన్నారు.

ప్రయివేట్‌కు ధీటుగా విద్యాబోధన

- జిల్లా రీజినల్ కోఆర్డినేటర్ షకీన
- ఎంజేపీటీ 36వ వార్షికోత్సవ వేడుకలు

నవతెలంగాణ-నాగార్జునసాగర్



ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థలకు దీటుగా ప్రభుత్వం సర్కారు బడులు, గురుకులాల్లో విద్యాబోధన అందిస్తున్నారని జిల్లా రీజనల్ కోఆర్డినేటర్ షకీన అన్నారు. నాగార్జునసాగర్ హిల్ కాలనీలోని మహాత్మా జ్యోతిబాపూలే బీసీ బాలుర సంక్షేమ గురుకుల పాఠశాల(ఎంజేపీటీ) 36వ వార్షికోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. గురుకుల కళాశాల ప్రధానోపాధ్యాయులు రజనీకాంత్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంజేపీటీ నల్గొండ జిల్లా ఆర్.సి.ఓ ఎం.షకీన హాజరై ఉపాధ్యాయులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థుల కళాప్రదర్శనలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. వివిధ అంశాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు అతిథులు బహుమతులు ప్రదానం చేశారు. అనంతరం నల్గొండ జిల్లా ఆర్‌సిఓ షకీన మాట్లాడారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు రజనీకాంత్ మాట్లాడుతూ 1987 సంవత్సరంలో పాఠశాల నెలకొల్పబడిందని అప్పటినుండి అనేక మంది పూర్వ విద్యార్థులు చదువుకొని ఉన్నత పదవులలో ఉన్నారని అన్నారు.నందికొండ కౌన్సిలర్ మంగత నాయక్ మాట్లాడుతూ..పూర్వం మేము చదువుకునే రోజుల్లో హాస్టల్లో ఉంటూ చాలి చాలని అన్నంతో ఎంతో కష్టపడి చదువుకుని ఈస్థాయిలో ఉన్నామని అలాగే మీరు కూడా ఎలాంటి వ్యసనాలకు బానిస కాకుండా కష్టపడి చదివి ఉన్నతస్థాయికి చేరాలని చదువుకున్న పాఠశాల మరియు తల్లిదండ్రులకు మంచి పేరును తీసుకురావాలి అన్నారు. ఈకార్యక్రమంలో నాట్కో ఫార్మా అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ చంద్ర శేఖర్ పాటిల్, నాట్కో ఏజీఎం రంజిత్ కుమార్, ఎం.జె.పి.టి డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ రవీంద్ర చారి,కెనరా బ్యాంక్ మేనేజర్ శ్రీధర్ మరియు ఉపాధ్యాయులు,విద్యార్థుల తల్లిదండ్రులు ,విద్యార్థులు తదితరులు హాజరయ్యారు.

డాక్యుమెంట్ పోయినది

వంగరి రమేష్ తండ్రి: వంగరి పాపయ్య గ్రా॥ రాఘవపురం,బీబీనగర్ మం॥,యాదాద్రి భువనగిరి జిల్లాకు చెందిన సర్వే నెం.173/పార్ట్‌లో ప్లాట్ నెం.2, డాక్యుమెంట్ నెం. 15741/2019 గలది బస్సులో ప్రయాణిస్తుండగా పడిపోయినది. దొరికినవారు సెల్: 9603305753 కు తెలియజేయగలరు.

నాగార్జునసాగర్ ఆయకట్టు కింద ఉన్న
చెరువులు, కుంటలు నింపాలి

- మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి

నవతెలంగాణ-దామరచర్ల



నాగార్జునసాగర్ ఎడమ కాలువ కింద ఉన్న చెరువులను కుంటలను నింపి తాగునీరు ఎద్దడిని నివారించాలని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి కోరారు. దామరచర్లలోని పలు చెరువులను ఆదివారం పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడారు. నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ ఎడమకాల పరిధిలో మంచినీటి ఎద్దడి ప్రారంభమైందని చెప్పారు. చెరువులు పూర్తిగా ఎండిపోయి భూగర్భ జలాలు అడుగంటడం తో మంచినీటి బోర్లు ఎండిపోయి త్రాగడానికి నీరు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు చెప్పారు. ఎంతో మంది దూర ప్రాంతాల నుండి ట్యాంకర్ల ద్వారా తెచ్చుకుంటు నానా ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు.మిషన్ భగీరథ నీరు కూడా అన్ని గ్రామాలలో పూర్తిస్థాయిలో రావడం లేదని అన్నారు. ఇటీవల సాగర్ నుండి ఖమ్మం జిల్లా పాలేరు ప్రాజెక్టుకు ముందు జాగ్రత్తగా నీటి విడుదల చేసిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ ఆయకట్టు పరిధిలో గ్రామాలలో చెరువులకు కూడా ఈ విధంగా మీరు నీరు విడుదల చేసి నింపినట్లైతే భూగర్భ జలాల లభ్యత పెరిగి తిరిగి చేతిపంపు బోర్లు ద్వారా త్రాగునీటి సౌకర్యం ఏర్పడే అవకాశం ఉందన్నారు.వేసవి ప్రారంభంలోనే ఇంత నీటి కొరత ఉంటే నిండు వేసవిలో పరిస్థితి మరింత తీవ్రత ఏర్పడే అవకాశం ఉందన్నారు.అదేవిధంగా కొంతమంది రైతులు బోర్లపై ఆధారపడి వేసుకున్న పంట పూర్తిగా ఎండిపోవడం జరిగిందన్నారు. అట్టి పంటను గొర్లు పశువులు మేపడం జరుగుతుందన్నారు. రెవిన్యూ, వ్యవసాయ అధికారులు పరిశీలించి పంట నష్టాన్ని గుర్తించి వారికి నష్టపరిహారం ఇవ్వాలని అన్నారు. కావున ప్రభుత్వం వెంటనే స్పందించి నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ ఎడమ కాలువ నుండి పరిహక ప్రాంతాలలో చెరువులను నింపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, రైతు సంఘం జిల్లా నాయకులు వీరేపల్లి వెంకటేశ్వర్లు ,పార్టీ మండల కార్యదర్శి వినోద్‌నాయక్, సీనియర్ నాయకులు పాపానాయక్, దయానంద్, ఎర్రనాయక్,కోటిరెడ్డి, సుభాని, గోపి, వెంకట్‌రెడ్డి, విజయ్, రవి, బాలు, పిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

చౌటుప్పల్ మున్సిపాలిటీ అభివృద్ధే లక్ష్యం

- మున్సిపల్ చైర్మెన్ వెన్‌రెడ్డి రాజు



నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డులను అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు అన్నారు. ఆదివారం మున్సిపాలిటీ పరిధిలోని 1,9,16,19 వార్డుల్లో సీసీ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రయినేజీ నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వార్డుల్లో నెలకొన్న సమస్యలను అంచెలంచెలుగా పరిష్కరించి అభివృద్ధి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్‌ఛైర్మన్ బత్తుల శ్రీశైలం, సీపీఐ(ఎం) మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ గోపగోని లక్ష్మణ్, కౌన్సిలర్లు దండ హిమబిందుఅరుణ్‌కుమార్, బండమీది మల్లేశం, కోరగోని లింగస్వామి, ఎమ్‌డి.బాబాషరీఫ్, పోలోజు శ్రీధర్‌బాబు, సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు ఎమ్‌డి.పాషా, మాజీ ఎంపీపీ చిక్క నర్సింహా, నాయకులు బొడిగె బాలకృష్ణ, సుర్కంటి వెంకట్‌రెడ్డి, ఉష్కాగుల రమేశ్, శ్రీను, మొగుదాల రమేశ్‌గౌడ్, బొడ్డు శ్రీనివాస్‌రెడ్డి, అంజిరెడ్డి, సందగల్ల సతీశ్, ఊదరి యాదయ్య, ఎజాస్, తొర్పునూరి రాందాస్‌గౌడ్ పాల్గొన్నారు.

నిరుద్యోగ యువతకు బాసటగా ఎమ్మెల్యే వీరేశం

- 60 కంపెనీలతో మెగా జాబ్ మేళా

నవతెలంగాణ-నకిరేకల్



నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం సహకారంతో నిర్వహించిన మెగాజాబ్ మేళా కార్యక్రమానికి ఆదివారం నకిరేకల్ పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రారం భించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలోని ప్రతి పేద విద్యార్థికి అండగా ఉండడమే తమ లక్ష్యమన్నారు.మెగా జాబ్‌మేళా విద్యార్థుల బంగారు భవిష్యత్‌కు ఆసరాగా నిలుస్తుందన్నారు.ప్రతి పేద విద్యార్థుల కలలను నెరవేర్చడంతో తోడ్పాటుగా ఉంటామన్నారు.ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు.ఎంపికైన అభ్యర్థులకు కంపెనీల ప్రతినిధుల ద్వారా వెంటనే నియామక పత్రాలు అందజేశారు.యువతి, యువకులకు జాబ్‌మేళాకు విచ్చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్తులో కూడ మరిన్ని అవకాశాలు కల్పిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో డీఎస్పీ శివరాంరెడ్డి, బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ చైర్మెన్ పూజర్ల శంభయ్య, మెనిఫెస్టో కమిటీ సభ్యులు చామల శ్రీనివాస్, నకిరేకల్ ఎంపీపీ బచ్చుపల్లి శ్రీదేవి గంగాధర్‌రావు, కంపెనీల ప్రతినిధులు, కన్సల్టెన్సీ మన్మోహన్, సత్య తదితరులు పాల్గొన్నారు.

భువనగిరి ఎంపీ టికెట్ చామలకు కేటాయించాలి

నవతెలంగాణ-నకిరేకల్



పార్లమెంట్ ఎన్నికల్లో భువనగిరి నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థిగా చామల కిరణ్‌కుమార్ రెడ్డికి ఎంపీ టికెట్ కేటాయించాలని జిల్లా కాంగ్రెస్ సంయుక్త కార్యదర్శి బొడ్డు నాగరాజు ముదిరాజ్ కాంగ్రెస్ పార్టీ అధిష్టానాన్ని కోరారు. ఆదివారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటుచేసిన విలేకర్లతో ఆయన మాట్లాడారు.రాహుల్‌గాంధీ టాస్క్‌ఫోర్స్ యువజన కాంగ్రెస్ సభ్యునిగా,జాతీయ యువజన కాంగ్రెస్ కార్యదర్శిగా, మూడు రాష్ట్రాల యువజన కాంగ్రెస్ ఎన్నికల ఇన్చార్జిగా పనిచేసిన అనుభవం కిరణ్ కుమార్ రెడ్డికి ఉందన్నారు. భువనగిరి పార్లమెంట్ పరిధిలోని ఏడు నియోజకవర్గాలలోని పేద ప్రజలు, పార్టీ కార్యకర్తల కోసం అనేక సేవా కార్యక్రమాలు చేసిన వ్యక్తిగా పార్లమెంటు ప్రజలకు కిరణ్‌కుమార్‌రెడ్డి సుపరిచితుడని పేర్కొన్నారు.అలాంటి యువకుడికి ఎంపీ టికెట్ కేటాయిస్తే ఖచ్చితంగా గెలుపొందుతారని ఆశాభావం వ్యక్తం చేశారు.తెలంగాణలో 10 నుండి 14 ఎంపీ స్థానాలు కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుం టుందన్నారు. ఈ సమావేశంలో పార్టీ మండల్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ఎండి అబ్దుల్ మజీద్, శ్యామల శ్రీనివాస్, బొడ్డు రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల్లో సృజనాత్మకశక్తిని వెలికితీసేందుకే టాలెంట్‌టెస్ట్‌లు

- ఎస్ఎఫ్ఐ కృషి అభినందనీయం

నవతెలంగాణ-సూర్యాపేట



విద్యార్థుల్లో దాగున్న సృజనాత్మ కశక్తిని వెలికితీసేందుకు టాలెంట్‌టెస్టులు దోహదపడతాయని సృజనపాఠశాల యాజమాన్యం మిర్యాల శ్రీనివాస్ రావు,రవికుమార్ అన్నారు.ఆదివారం స్థానిక సృజన పాఠశాలలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు నిర్వహించిన టాలెంట్ టెస్ట్ ప్రశ్నాపత్రాన్ని వారు విడుదల చేసి మాట్లాడారు. 25 ఏండ్లుగా విద్యార్థులను ప్రోత్సహించడానికి, పరీక్షల పట్ల వారి భయాన్ని పోగొట్టడానికి టాలెంట్‌టెస్ట్‌లు నిర్వహిస్తున్న ఎస్ఎఫ్ఐ కృషి అభినందనీయమన్నారు.విద్యారంగ సమస్యల పట్ల అనేక పోరాటాలు ఉద్యమాలు నిర్వహిస్తూనే, విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించడం కోసం ఎస్ఎఫ్ఐ తన వంతు బాధ్యత నిర్వర్తిస్తుందన్నారు. అనేక విద్యార్థి సంఘాలు ఉన్నప్పటికీ విద్యార్థులకు వెన్నంటి ఉన్న సంఘం మాత్రం ఎస్ఎఫ్ఐ అని వారు కొనియాడారు, రానున్న వార్షిక పరీక్షల్లో విద్యార్థులు మంచివిజయాలను సాధించాలని ఆకాంక్షించారు. తల్లిదండ్రులతో పాటు అధ్యాపకులకు యాజమాన్యాలకు మంచి పేరును తీసుకురావాలన్నారు. ఎస్ఎఫ్ఐ మరిన్ని బహుముఖ కార్యక్రమాలు నిర్వహించాలని , ఎస్ఎఫ్ఐ కు విద్యార్థులు ఎల్లవేళలా అండగా ఉంటారన్నారు. జిల్లా కేంద్రంలో 22 సెంటర్లలో వందలాది మంది విద్యార్థులు టాలెంట్ టెస్ట్‌లో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధనియాకుల శ్రీకాంత్ వర్మ, జిల్లా నాయకులు తాళ్ల వినయ్, యాతాకుల ప్రవీణ్, మేడి గోపికృష్ణ, బ్రహ్మం, జ్యోత్స్న,సైదాని, సాయి,తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

యాదాద్రి పవర్‌ప్లాంట్‌తో వరికి ఉరే...!

- ఆమ్ల వర్షాలతో తగ్గనున్న దిగుబడులు
- మానవుల్లో సంతానోత్పత్తి సమస్యలు
- కాలుష్య కారకం థర్మల్‌పవర్ ప్లాంట్
- అభివృద్ధి ముసుగులో పర్యావరణ విధ్వంసం
- అడ్డదారి అనుమతులతో ప్లాంట్ నిర్మాణం
- పరిసర ప్రాంత ప్రజలకు ఆరోగ్య సమస్యలు
- వన్యప్రాణులకూ పొంచి ఉన్న ముప్పు
- మూడోసారి ముగిసిన ప్రజాభిప్రాయ సేకరణ



నవతెలంగాణ-నల్లగొండ టౌన్

తెలంగాణ వెలుగు దివ్వెగా బీఆర్ఎస్ ప్రభుత్వం అభివర్ణిస్తూ కోల్‌బెల్ట్ ఏరియాకు దూరంగా నల్లుగొండ జిల్లా దామరచర్ల మండలం వీర్లపాలెం సమీపంలో చేపట్టిన యాదాద్రి థర్మల్ పవర్‌ప్లాంట్ నిర్మాణం ఈ ప్రాంత ప్రజలకు మేలు కంటే పర్యావరణపరంగా కీడు ఎక్కువగా చేస్తుందని పర్యావరణవేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ ప్లాంట్ ద్వారా వెలువడే కర్బన ఉద్గారాలతో కురిసే ఆమ్లవర్షాలు ఆ ప్రాంతంలో పంటలను నాశనం చేస్తాయని, ప్రత్యేకించి ఈ ప్రాంతంలో ఎక్కువగా పండించే వరి పంటకు ఉరి వేసినట్టే అవుతుందని హెచ్చరిస్తున్నారు. అంతేకాకుండా ఈ ప్రాంతంలో నివసించే మనుషుల ఆరోగ్యాన్ని కూడా దెబ్బ తీస్తుందని, సంతానోత్పత్తి సమస్యలు తలెత్తుతాయని చెబుతున్నారు.

కాలుష్య నియంత్రణ టెక్నాలజీ లోపం.. ప్రజలకు శాపం..

థర్మల్ పవర్ ప్లాంట్స్ ఏర్పాటులో కాలుష్యాన్ని తగ్గించాలని 2017లో కేంద్రం ఆదేశాలు జారీ చేసింది. సల్ఫర్‌డై ఆక్సైడ్, నైట్రోజన్ ఆక్సైడ్‌మోతాదు తగ్గించేందుకు రెండు యూనిట్ల ఎఫ్‌జీడీలు నిర్మించాలి. యాదాద్రి ప్లాంట్‌లో అవిరి బయటకు పంపించే పొగ గొట్టం దగ్గర మండించే వాయువులు బయటకు పంపించేందుకు 275 మీటర్ల ఎత్తయిన పొగగొట్టాలు కట్టారు. వాయువులను శుద్ధి చేసే యూనిట్లకు కేంద్రం పేర్కొన్న టెక్నాలజీ లేకపోవడంతో గొట్టాల ద్వారా నేరుగా అవిరిగాలిలో కలిసే ప్రమాదం నెలకొంది. దీని వల్ల ప్లాంటు పరిసరాల గ్రామాలపైన, అడవులపైన ఆమ్లవర్షాలు కురిసే ప్రమాదమందని పర్యావరణవేత్త బాబూరావు హెచ్చరించారు. సదరు ఆమ్లవర్షాలతో ఆ ప్లాంట్‌భాగాలు సైతం తుప్పు పట్టే అవకాశం ఉందని చెప్పారు. అలాగే సల్ఫర్‌ఆక్సైడ్, నైట్రోజన్ ఆక్సైడ్ విడుదలతో వాయుకాలుష్యం, జలకాలుష్యం, భూ క్షీణత ఏర్పడి వన్యప్రాణులకు, పంటలకు, మనుషులకు ప్రమాదకరంగా పరిణమిస్తుందని హెచ్చరించారు.

మూడో విడత ముగిసిన ప్రజాభిప్రాయసేకరణ...

సూపర్ క్రిటికల్ అల్ట్రా టెక్నాలజీతో రూ.29,965 కోట్ల వ్యయంతో చేపట్టిన 4 వేల మెగావాట్ల యాదాద్రిథర్మల్ ప్లాంట్‌పై తిరిగి ప్రజాభిప్రాయ సేకరణ చేముట్టాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన సంగతి తెలిసిందే.ఈ మేరకు ఫిబ్రువరి 20న ఉదయం 11 గంటలకు ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టనున్నట్టు పర్యావరణ, కాలుష్య నియంత్రణ మండలి వెల్లడించింది. అయితే.. యాదాద్రి థర్మల్‌పవర్ ప్లాంట్‌కు సంబంధించిన ముసాయిదా ఎన్విరాన్ మెంటల్ ఇంపాక్ట్ అసెస్‌మెంట్ (ఈఐఏ) నివేదికలో తీవ్రలోపాల నేపథ్యంలో ఈనెల 20న జరిగిన ప్రజాభిప్రాయసేకరణ కీలకంగా మారింది.

ఎన్జీటీలో కేసులతో పర్యావరణ సమస్యలు బహిర్గతం....

యాదాద్రిప్లాంటుకు పర్యావరణ అను మతి ఇవ్వడం తగదంటూ జాతీయ హరిత ట్రిబ్యునల్ (ఎన్జీటీ)లో వైజాగ్?కు చెందిన సమతతోపాటు, ముంబైకి చెందిన కన్సర్వేషన్ యాక్షన్ ట్రస్ట్ అనే స్వచ్ఛంద సంస్థ కేసు వేశాయి. దీనిపై విచారణ జరిపిన ఎన్జీటీ.. యాదాద్రి ప్లాంటు నిర్మాణం వల్ల ఆ ప్రాంతంలో పర్యావరణంపై పడే ప్రభావంపై అధ్యయనం కోసం వెంటనే టీవోఆర్? జారీ చేయాలని కేంద్ర పర్యావరణ శాఖను గత ఏడాది అక్టోబర్‌లో ఆదేశించింది. ఈ క్రమంలో కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో పర్యావరణ, అడవులు, వాతావరణ మార్పు మంత్రిత్వ శాఖలు మరో సారి ప్రజాభిప్రాయ సేకరణకు సిద్ధమయ్యాయి. యాదాద్రి థర్మల్‌పవర్ ప్లాంట్‌కు 2,100 ఎకరాల అటవీ భూముల్లో నిర్మించారు. రాజీవ్‌గాంధీ టైగర్ రిజర్వ్‌జోన్ సమీపంలో, కృష్ణానది చెంతన దీన్ని నిర్మించారు.

అసలు అక్కడ ఎలా అనుమతి ఇచ్చారు..?

పర్యావరణ సమస్యలను పరిగణలోకి తీసుకోలేదంటూ ఎన్జీటీ (నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్)కి ఫిర్యాదు చేశారు. అటవీ శాఖ నుంచి తీసుకున్న భూములకు ప్రత్యామ్నాయంగా ఇచ్చిన భూములు కూడా డిండి ఎత్తిపోతలలో భాగమైన ముంపు భూములు కావడం గమనార్హం. ఆ భూమి అడవులకు పనికే రావన్న అంశం మరో సమస్యగా తయారైంది. అయితే.. మూడోసారి జరిగినప్రజాభిప్రాయ సేకరణపై పలు అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. థర్మల్‌ప్లాంట్ నిర్మాణంతో ఎదురయ్యే పర్యావరణ ప్రభావిత నివేదికను ప్రజలు చదవకుండా కాలుష్యనియంత్రణ మండలి తొలుత బహిర్గతం చేయలేదు. 829 పేజీల ఆంగ్ల నివేదికను మూడు భాగాలుగా పెట్టారు. తెలుగులో లేకపోవడంతో స్థానిక ప్రజలకు అది అర్థమయ్యే అవకాశం కూడా లేదని పర్యావరణ వేత్తలు చెబుతున్నారు. ముందుగా ఆ నివేదికను ప్రజల్లో చర్చకు పెట్టకపోవడం, గ్రామసభల ద్వారా అవగాహన కల్పించకపోవడం వంటివేవీ లేకుండానే మరోసారి ప్రజాభిప్రాయ సేకరణ తంతు ముగించి అనుమతుల కోసం అధికారులు ప్రయత్నిస్తున్నారన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

పర్యావరణ ప్రభావితా అంశాలలో ప్రధానంగా బొగ్గు విద్యుత్ ప్లాంట్ నుండి గాలిలోకి విడుదలయ్యే అనేక వాయు కాలుష్య కారకాలు ఉన్నాయి. వీటిలో సల్ఫర్ డయాక్సైడ్(ఎస్‌వో), కార్బన్ మోనాక్సైడ్ (సీవో), నైట్రోజన్ ఆక్సైడ్లు (ఎన్‌వోఎక్స్) , ఓజోన్ (వో) ఉన్నాయి. సస్పెండ్ పర్టిక్యులేట్ మేటర్ (ఎస్‌పీఎం), సీసం, నాన్‌మీథేన్ హైడ్రోకార్బన్ కూడా విడుదలవుతాయి. ఉష్ణోగ్రతలు సైతం రెట్టింపవుతాయి. సల్ఫర్ డయాక్సైడ్ (ఎస్‌వో) అనేది బొగ్గు ఆధారిత విద్యుత్తు ప్లాంట్ల నుండి వచ్చే ఒక సాధారణ కాలుష్యం. కొన్నిసార్లు అధిక ఆక్సిజన్ కారణంగా ఎస్‌వో కూడా ఏర్పడుతుంది. ఇది వాతావరణంలోని తేమతో కలిసిపోతుంది. ఆమ్లవర్షాన్ని కలిగిస్తుంది.బొగ్గు ఆధారిత విద్యుత్తు ప్లాంట్ల నుండి వచ్చే ఎస్‌పీఎం ప్రధానంగా మసి, పొగ, చిక్కటి ధూళి కణాలు.. ఆస్తమా, శ్వాసకోశ, ఊపిరితిత్తుల వ్యాధులకు కారణమవుతాయి. చర్మ కంటి దురద, గుండె జబ్బులనూ కల్గిస్తాయి. అలాగే బొగ్గు పవర్ ప్లాంట్‌లో నీటిని బొగ్గును కడగడానికి ఉపయోగిస్తారు. బాయిలర్ ఫర్నేస్‌లో తిరుగుతూ ఆవిరిని ఉత్పత్తి చేయడానికి పరికరాలను శీతలీకరించడానికి ఉపయోగిస్తారు. బొగ్గుతో శుద్ధి చేసిన నీటి దుమ్ము భూగర్భ జలాలను కలుషితం చేస్తుంది. వేడి నీటిని చల్లబరచకుండా జల వనరులలోకి వదిలేస్తే, వాటి ఉష్ణోగ్రత పెరుగుతుంది. తద్వారా జల, వృక్షజాలం, జంతుజాలం??మీద ప్రభావం చూపుతుందంటున్నారు పర్యావరణ వేత్తలు. జీవరాశుల్లో, పశు వులు, మహిళల్లో సంతానోత్పత్తి సమస్యలను కూడా కల్గిస్తాయని గతయిలోని పరిశోధన నివేదికలు చాటుతున్నాంటున్నారు. మరోవైపు బొగ్గు విద్యుత్తు ప్లాంట్‌ల నుండి శుద్ధి చేయని గాలి, నీటి కాలుష్య కారకాలు నీటి వనరులను, ప్రక్కనే ఉన్న ప్రాంతాలలోని వృక్షజాలం, జంతుజాలంపై ప్రభావం చూపుతాయని, వాటిని జీవన లేదా జీవనోపాధి కార్యకలాపాలకు అనర్హులుగా చేస్తాయంటున్నారు. అదీగాక బాయిలర్లు, టర్బైన్లు, క్రషర్లు వంటి పరికరాల వినియోగంతో పవర్ ప్లాంట్ల నుండి వెలువడే అధిక శబ్ద స్థాయిలు ప్లాంట్‌లలో పనిచేసే వ్యక్తులపై ప్రభావం చూపుతాయని చెబుతున్నారు.

ప్రమాదమని తెలిసినా ప్లాంట్ల నిర్మాణాలు....

థర్మల్ విద్యుత్తు ప్లాంట్లతో వెలువడే కాలుష్యం వాయు, జల, భూ, శబ్ద కాలుష్యాలకు కారణమవుతుందని తెలిసినా ప్రజాసంక్షేమం కంటే ప్లాంట్ల నిర్మాణమే లక్ష్యంగా తప్పుడు నివేదికలతో అనుమతులు సాధిస్తున్నారనేది పర్యావరణవేత్తల వాదన. 2017లో సెంట్రల్ ఎలక్ట్రిసిటీ అథారిటీ వారు పవర్ ప్లాంట్స్ నుంచి నిపుణులను, బీహెచ్ఈఎల్ నుంచి ఒకరిని, ఇతర రంగాల నిపుణలతో కమిటీ కమిటీ ఏర్పాటు చేశారు. కొత్తగా ఫ్లూ గ్యాస్ డీసల్ఫరైజేషన్ (ఎఫ్జీడీ) ప్లాంట్ పెట్టినప్పుడు ఎలాంటి మార్పులు పాటించాలి? ఎలాంటి నియమాలు పాటియిచా లి? అనే అంశాలు రూపొందించారు. కానీ యాదాద్రి ప్లాంట్‌లో అలాయిటిది పెట్టలేదు. ఇన్నేళ్లయినా కమిటీ సూచనలను పట్టించుకోలేదు. పర్యావరణ నిబంధనల్లో ఎఫ్‌జేడీ పెట్టాలని నిర్దేశిస్తూనే.. 275 మీటర్ల గొట్టాలు నిర్మించవచ్చని గందరగోళ నిబంధనలు పొందుపరుచడంతో వాటి మాటున కాలుష్య నివారణ చర్యలను యథేచ్ఛగా ఉల్లంఘిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. 2017 తర్వాత రామగుండెంలో 800 చొప్పున రెండు యూనిట్లు, విజయవాడ, కృష్ణపట్నంలో, ఇబ్రహీంపట్నంలో కట్టిన ప్లాంట్లలోనూ 275 మీటర్ల గొట్టాలనే నిర్మించడం గమనార్హం.150 మీటర్ల వరకే నిర్మించాల్సిన అవిరి గొట్టాలు.. 275 వరకు నిర్మించేసి, వాతావరణ కాలుష్యం తక్కువ వచ్చిందని చెబుతు మోసం చేస్తున్నారని నిపుణులు చెబుతున్నారు. దేశంలో ఇప్పటికే నడుస్తున్న థర్మల్‌పవర్ ప్లాంట్లు వెదజల్లే వాతావరణ కాలుష్యంతో వాటి చుట్టుపక్కల ఏటా 12వేల మంది ప్రజలు ఆయు ప్రమాణాల కంటే ముందే ప్రాణాలు కోల్పోతున్నారని, ఈ లెక్కన యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ కాలుష్యంతో ఏటా 2వేల మంది ప్రాణాలకు ప్రమాదం ఏర్పడవచ్చని పర్యావరణ వేత్తలు హెచ్చరిస్తున్నారు. పంట దిగుబడితగ్గిపోవడం, జీవోత్పత్తి సామర్థ్యాలుపడిపోవడం జరుగుతుందని ఇప్పటికే అనేక అధ్యయనాలు వెల్లడించాయని వారు ప్రస్తావిస్తున్నారు.